# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ బుధవారం, 11 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 127 పేజీలు 09 వెల : 6/-




## డిజిటల్ యుగంలో సవాళ్లు

**డీప్ ఫేక్, గోప్యతకు భంగం వంటి అంశాలు ఆందోళనకరం**

**ప్రజల హక్కులు, గౌరవాన్ని కాపాడే వాతావరణాన్ని సృష్టించాలి : రాష్ట్రపతి ముర్ము**

**న్యూఢిల్లీ:** ప్రస్తుత డిజిటల్ యుగంలో సవాళ్లు పొంచి ఉన్నాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం విస్తతంగా వ్యాప్తి చెందుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలు, డీప్ ఫేక్, ప్రజల గోప్యతకు భంగం వంటి అంశాలు మానవులకు కొత్త ముప్పుగా పరిణమిస్తున్నాయన్నారు. వీటిని నివారించాలంటే ప్రజల హక్కులను, గౌరవాన్ని కాపాడే డిజిటల్ వాతావరణాన్ని కల్పించడం ముఖ్యమని 'మానవ హక్కుల దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి పేర్కొన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలతో పాటు వాతావరణంలో వచ్చే వివిధ రకాల మార్పులను ఎదుర్కొంటోందని అన్నారు. ప్రస్తుత ప్రజల జీవితాల్లో ఏఐ ప్రభావం గురించి రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ "కృత్రిమ మేధ ఇప్పుడు మన రోజూవారీ జీవితంలోకి ప్రవేశించింది. ఇది మన సమస్యలను పరిష్కరిస్తోంది. కానీ మనకు తెలియకుండానే పలు కొత్త సమస్యలు సృష్టిస్తోంది. దీనికి ప్రాణం లేకపోయినా సృష్టించింది మానవులే కాబట్టి.. ఈ సవాళ్లకు మనమే తగిన పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. సార్వత్రిక మానవ హక్కుల పరిరక్షణ ప్రకటనను ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1948లో ఆమోదించింది. ఆ తీర్మానంలో రూపొందించిన హక్కులు, స్వేచ్ఛపై అందరిలోనూ అవగాహన పెంచి, వాటి అమలుకు రాజకీయ దృఢ సంకల్పాన్ని పెంపొందించడానికి ఏటా డిసెంబరు 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన పెంచడానికి, ప్రభుత్వాలు మరింత బలంగా వాటి పరిరక్షణకు పూనుకోవడానికి ఈ కార్యక్రమాలు ప్రేరణగా నిలిచే అవ కాశం ఉందని ఐరాస పేర్కొంది. ఇందులో భాగంగా రూపొందించిన సుస్థి రాభివ ృద్ధి లక్ష్యాలను 2030 నాటికి సాకారం చేయాలని పిలుపునిచ్చింది.

# రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాసం

*దేశ చరిత్రలోనే మొదటిసారి.. తీర్మానంపై 60 మంది 'ఇండియా' ఎంపీల సంతకాలు*






**న్యూఢిల్లీ :** ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆయనపై రాజ్యసభలో విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాయి. ఛైర్మన్‌పై ఇంతటి తీవ్ర చర్యకు ఎంపీలు దిగడం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని చెబుతున్నారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆర్‌జేడీ, టీఎంసీ, డీఎంకే, సీపీఐ, సీపీఎం, జేఎంఎం, ఆప్ తదితర పార్టీలకు చెందిన 60 మంది ఎంపీలు దానిపై సంతకాలు చేశారు. కాంగ్రెస్ ఎంపీలు జైరాం రమేశ్, సయ్యద్ నాసిర్ హుస్సేన్ సదరు తీర్మానాన్ని మంగళవారం రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీకి అందజేశారు. అయితే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు ఇతర పార్టీల పార్లమెంటరీ నేతలు ఈ తీర్మానంపై సంతకాలు చేయలేదు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నందున కాంగ్రెస్ అగ్రనేతలు సంతకాలు పెట్టలేదని ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు స్పష్టం చేశారు. మరోవైపు.. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మంగళవారం కూడా ఎలాంటి కార్యకలాపాలు జరుగలేదు. ఉభయసభల్లోనూ పెద్దఎత్తున గందరగోళం చెలరేగింది. పారిశ్రామికవేత్త అదానీపై అమెరికాలో చార్జిషీటు, ఆయనతో ప్రధాని మోదీ సంబంధాలపై చర్చకు కాంగ్రెస్ యథాప్రకారం పట్టుబట్టింది. బీజేపీ ఎదురుదాడికి దిగింది. అమెరికా ఇండస్ట్రియలిస్ట్, భారత వ్యతిరేకి జార్జి సొరోసతో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి లింకులున్నాయని.. ఆ పార్టీ దేశద్రోహానికి పాల్పడుతోందని.. ఈ అంశంపై చర్చించాలని డిమాండ్ చేసింది. పరస్పర ఆరోపణలు, నినాదాలతో ఉభయసభలూ అట్టుడికాయి. దీంతో ఎలాంటి కార్యకలాపాల్లేకుండానే సభలు బుధవారానికి వాయిదా పడ్డాయి. కాగా.. దన్‌ఖడ్ ఎగువ సభలో అధికార కూటమికి అనుకూలంగా అత్యంత పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయోజనాల కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ఆయనపై ఇండియా కూటమి అవిశ్వాసం ప్రతిపాదించిందని 'ఎక్స్'లో తెలిపారు. ధన్‌ఖడ్‌తో పలు అంశాలపై విపక్ష ఎంపీలకు విభేదాలు ఉన్నాయి. తమపై దాడికి అధికార పక్షానికి ఎక్కువ అవకాశాలు ఇస్తున్నారని వారు గుర్రుగా ఉన్నారు. గత ఆగస్టులోనే అవిశ్వాసం పెట్టాలనుకున్నా ఆయనకు మరో అవకాశం ఇవ్వాలని భావించారు. తాజా సమావేశాల్లో సొరోస-సోనియా లింకులపై చర్చకు బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసులను తిరస్కరించిన ఛైర్మన్.. తిరిగి ఆ అంశాన్ని జీరో అవర్‌లో ప్రస్తావించేందుకు అనుమతివ్వడంతో కాంగ్రెస్ ఎంపీలు మండిపడ్డారు. దీంతో ఆయనపై అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించారు. ఇతర ఇండియా కూటమి ఎంపీలు కూడా మద్దతిచ్చారు. రాజ్యాంగంలోని 67 (బీ), 92, 100వ అధికరణల ప్రకారం.. రాజ్యసభ ఛైర్మన్‌ను తొలగించాలంటే తొలుత సభలో తీర్మానం ప్రవేశపెట్టాలి. ఓటింగ్ రోజు హాజరైన సభ్యుల్లో సగం మంది కంటే ఒకరు ఎక్కువగా దానికి అనుకూలంగా ఓటు వేయాల్సి ఉంటుంది. అప్పుడే ఆయన్ను తొలగించడం సాధ్యపడుతుంది. రాజ్యసభ ఛైర్మన్ ఉపరాష్ట్రపతి కూడా కావడంతో లోక్‌సభలోనూ తీర్మానం ఆమోదం పొందాల్సి ఉంటుంది. కాగా..ఈ సమావేశాల్లో అవిశ్వాస తీర్మానంపై చర్చకు సాంకేతికంగా వీలుపడదని.. 14 రోజుల ముందు తీర్మానానికి నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని.. ఇంకో 8 రోజుల్లో శీతాకాల సమావేశాలు ముగియనున్నాయని రాజ్యసభ సచివాలయం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయితే రాజ్యసభలో ఎన్‌డీఏకి

మిగతా 9లో..

## పోడు సాగుకు సోలార్ పవర్

- గిరిజనశాఖకు ఆదేశాలు జారీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజావాణిని కొనసాగిస్తాం
- ప్రజలకు జవాబుదారీగా పని చేస్తాం
- బిఆర్ఎస్ సర్కార్ ఏనాడూ పోడు రైతులను పట్టించుకోలేదు
- ప్రజావాణిపై నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**


అటవీ చట్టం ద్వారా పట్టాలు పొందిన పోడు రైతులు సాగు చేసుకోవడానికి సోలార్ ద్వారా ప్రతి వ్యవసాయం పంపు సెట్ కు కరెంటు అందించడానికి చర్యలు తీసుకుంటాం. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖకు త్వరలో ఆదేశాలు ఇస్తాం. ప్రజల అవసరాలు వారి ఇబ్బందులను నేరుగా చెప్పుకోవడానికి ప్రజా ప్రభుత్వం ప్రజావాణిని ఏర్పాటు చేసింది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజావాణి కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తాం.. ఫారెస్ట్ రైట్ యాక్ట్ ద్వారా పట్టాలు పొందిన పోడు రైతులు సాగు చేసుకోవడానికి సోలార్ ద్వారా ప్రతి వ్యవసాయం పంపు సెట్ కు కరెంటు అందించడానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పోడు రైతులు సోలార్ పవర్ పెట్టుకోవడానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని గిరిజన సంక్షేమ శాఖకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలు వారి ఇబ్బందులను నేరుగా చెప్పుకోవడానికి ప్రజా ప్రభుత్వం ప్రజావాణిని ఏర్పాటు చేసిందన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజావాణి కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని వెల్లడించారు. ఏడాది పూర్తి చేసుకున్న ప్రజా ప్రభుత్వంలో నిర్వహించిన ప్రజావాణిలో పెట్టుకున్న దరఖాస్తులకు పరిష్కారం లభించిందని లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం

మిగతా 9లో..

# ఆ పోలీసులను డిస్మిస్ చేయాలి

- హామీలు నెరవేర్చమన్న ఆశాలపై దుశ్శాసన పర్వమా?.. రేవంత్ రెడ్డీ... ఆడబిడ్డలపై నీకున్న గౌరవం ఇదేనా?
- పోలీసులు ఏం చేసినా నడుస్తుందనుకుంటే కుదరదు
- కేటీఆర్ ధ్వజం

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**



ఆడబిడ్డలని కూడా చూడకుండా ఆశా వర్కర్ల చీరలు లాగి, దాడికి పాల్పడిన ఏసీపీ, సీఐ, ఇతర పోలీసులను డిస్మిస్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'పోలీసులు అధికారం ఉంది.. ఖాకీ యూనిఫాం ఉంది.. ఏం చేసినా నడుస్తదనుకుంటే కుదరదు. వదిలిపెట్టబోమ'ని హెచ్చరించారు. సోమవారం ఆందోళన, అరెస్టుల సందర్భంగా గాయపడి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్ రహీంబీను మంగళవారం కేటీఆర్ మాజీ మంత్రులు మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి తదితరులతో కలిసి పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ ఒక తల్లిగా సోనియాగాంధీకి రాష్ట్రంలోని తల్లుల బాధలు తెలుస్తాయని, ఆమె జన్మదినం సందర్భంగా తమ సమస్యలు చెప్పుకుంటే పరిష్కారమవుతాయని ఆశా వర్కర్లు భావించారని చెప్పారు. ఆరు నెలల్లో వేతనం రూ.18 వేలకు పెంచుతామని, ఉద్యోగ భద్రత, బీమా కల్పిస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచిందని గుర్తు చేసేందుకు వస్తే ప్రభుత్వం జరిపిన దమనకాండ చూసి ప్రతి ఒక్కరి గుండె కదిలిపోయిందన్నారు. ఆందోళన సందర్భంగా ఆశా వర్కర్లను మామూలుగా కొట్టలేదని, మహిళలని చూడకుండా మగ పోలీసులు ఈడ్చుకెళ్లారన్నారు. భౌతికదాడులు చేయడంతో పాటు దుశ్శాసన పర్వానికి తెర తీశారన్నారు. ఓ ఏసీపీ దారుణంగా ఆడబిడ్డ చీర లాగాడన్నారు. 'రేవంత్ రెడ్డీ.. ఇదేనా మహిళల పట్ల నీకున్న గౌరవం. హోం మంత్రిగా నువ్వే ఉన్నావు. నీ ఆధ్వర్యంలో పనిచేసే పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించి 24 గంటలైనా ఎందుకు చర్యలు తీసుకోలేదు?

మిగతా 9లో..

# మోహన్‌బాబు ఇంటి వద్ద హైడ్రామా

- కూతురిని తీసుకెళ్లడానికి ఇంటికి వచ్చిన మనోజ్.. అడ్డుకున్న సెక్యూరిటీ
- గేట్లను తోసుకుని లోపలి
- ఆగ్రహంతో మనోజ్,మీడియాపై దాడి చేసిన మోహన్‌బాబు!
- మనోజ్‌కు తండ్రి వాయిస్ మెసేజ్

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**



సినీ పరిశ్రమలోని మంచు కుటుంబంలో గొడవలు రోజు రోజుకూ ముదురుతున్నాయి. మోహన్‌బాబు ఇంటి వద్ద మంగళవారం ఉదయం నుంచి రాత్రి నాటకీయ పరిణమాలు చోటుచేసుకున్నాయి. పహాడీషరీఫ్ పోలీసులు ఉదయం జల్‌పల్లిలోని మోహన్‌బాబు ఇంటికి వచ్చి అక్కడ పనిచేస్తున్న వారిని విచారించారు. ఇదిలా ఉండగా, మంచు విష్ణు విదేశాల నుంచి ఇంటికి రాగానే మోహన్‌బాబుతో కలిసి మంచు మనోజ్, అతని భార్యను ఇంటి నుంచి బయటికి పంపించినట్టు తెలిసింది. అనంతరం మంచు మనోజ్ విలేకరులతో మాట్లాడుతూ.. తనకు ఆస్తిపై ఎలాంటి ఆశా లేదని, అస్థిత్వం కోసం పోరాడుతున్నానని, తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. పోలీసులు ఒకవైపే మాట్లాడటం సమంజసం కాదన్నారు. తన వెంట ఉన్న బౌన్సర్లను పంపించేసి, తనను ఇంటి నుంచి బయటికి పంపించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. న్యాయం జరిగే వరకు ప్రపంచంలో ఎవరినైనా కలుస్తానంటూ మంచు మనోజ్ మోహన్‌బాబు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. మనోజ్ సాయంత్రం డీజీపీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీలను కలిసి జరిగిన ఎపిసోడ్‌ను వివరించారు. అనంతరం ఆయన నేరుగా జల్‌పల్లికి వచ్చారు. జల్‌పల్లి ఇంటి వద్ద గేట్లను మూసేయగా.. మీడియా ప్రతినిధులు బయటవేచి ఉన్నారు.

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
11-12-2024
2

## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం...



### విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి...

### సబ్ కలెక్టర్ వికాస్ మహతో..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బోధన్ పట్టణంలోని విజయ మేరీ పాఠశాలలో సీఎం కప్ 2024 క్రీడలను మంగళవారం సబ్ కలెక్టర్ వికాస్ మహతో,మున్సిపల్ చైర్మన్ తూము పద్మా ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుడ్యానికి దోహదపడతాయని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు.ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ,సీఐ వెంకటనారాయణ, ఎంఈవో నాగయ్య, ఎంపీడీవో బాలగంగాధర్, కౌన్సిలర్ లు శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మీర్ నజీర్ అలీ, పిఈటిలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి

### జిల్లా కోర్టు ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జ్ సునీత కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




విద్యార్థినులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని ఆ దిశగా విద్యాభ్యాసం చేస్తూ లక్ష్యాలను సాదించాలని నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజు అధ్యక్షత వహించగా అతిథిగా జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ప్రిన్సిపల్ సేషన్స్ జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ విద్యార్థినులు విద్యను అభ్యసించడం తమ హక్కు అని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ దిశగా భవిష్యత్తు విద్యాభ్యాసాన్ని చేస్తూ తాను అనుకున్నది సాధించాలని ఉద్బోదించారు. ప్రతి మహిళా ఉన్నతంగా తమ జీవితాన్ని తీర్చిదిద్దుకోవడం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్నిటికి మూలం విద్యాభ్యాసమేనని, ప్రస్తుతం కష్టపడి విద్య నేర్చుకోవడం పై ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని అన్నారు. అన్ని రంగాలలో మహిళలు ముందు ఉండాలని, ఉచిత న్యాయ సహాయం కూడా పొందవచ్చు అని అన్నారు.విద్యార్థి దశ నుంచే హక్కుల గురించి తెలుసుకోవాలి.. సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే హక్కుల గురించి తెలుసుకోవాలని, అన్ని విషయాలలో జిల్లా న్యాయ సేవా సంస్థ మహిళలకు హక్కుల పరిరక్షణ కోసం న్యాయ సేవ అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఏ అన్యాయం జరిగినా న్యాయ సేవా సంస్థ ఉచిత న్యాయ సహాయం చేస్తుందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే హక్కులతో పాటు విధులను కూడా సక్రమంగా నిర్వర్తించాలని ఉద్బోధించారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి విద్యార్థి దశ నుంచి బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రతి మహిళ, విద్యార్థినీ ఏ అన్యాయం జరిగినా ఉచిత న్యాయ సహాయం పొందడానికి జిల్లా న్యాయ సేవా సంస్థను సంప్రదించాలని విద్యార్థినులకు సూచించారు. సమాజంలో ఉన్న రుగ్మతలను నిర్మూలించడానికి మహిళల పట్ల జరుగుతున్న అణచివేత, అకృత్యాలను, నిర్మూలించేందుకు విద్యార్థినులు, యువతులు జాగరూకతతో వ్యవహరించాలని ఉద్బోధించారు. ప్రిన్సిపాల్ బుద్ధిరాజు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆవగాహన కల్పించి హక్కులను పొందే విధంగా కృషి చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

### రాజకీయ పార్టీలను కోరిన అదనపు కలెక్టర్ అంకిత్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ లోపు తెలియజేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ రాజకీయ పార్టీలను కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో మంగళవారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు,గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 545 గ్రామ పంచాయతీలు, 5022 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 5053 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో 180 జీపీలు,1766 వార్డులకు గాను 1786 పోలింగ్ కేంద్రాలు, బోధన్ డివిజన్ పరిధిలో 152 జీపీలు,1354 వార్డులకు గాను 1354 పోలింగ్ కేంద్రాలు, నిజామాబాద్ డివిజన్ పరిధిలో 213 జీ.పీలు, 1902 వార్డులకు గాను 1913 పోలింగ్ కేంద్రాలను ముసాయిదా జాబితాలో పొందుపర్చడం జరిగిందని వివరించారు. ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, జిల్లా పాలనాధికారి ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 12న అంగన్వాడీల చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఈనెల 12న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొనాలని నిర్ణయించిందని తమ సమస్యల పరిష్కారం కోసం జరిగే చలో హైదరాబాద్ ను జయప్రదం చేయటానికి సహకరించాలని టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పిడి కార్యాలయంలో సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనాలు నెలకు రూ. 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని బెనిఫిట్స్ ను టీచర్కు ఐదు లక్షలు, ఆయాకు మూడు లక్షలు ఇవ్వాలని, రిటైర్ అయిన వారికి జీవితంలో సగం పెన్షన్స్ సౌకర్యాన్ని కల్పించాలని, ఇప్పటికే అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నప్పటికీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చే సంవత్సరం పూర్తి అయిందన్నారు. అయినప్పటికీ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోగా 60 సంవత్సరాలు నిండిన అంగన్వాడీ టీచర్లను రిటైర్మెంట్ ప్రకటించి ఆరు నెలలు అవుతున్నప్పటికీ వారికి ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ఇవ్వకుండా ఇంటికి పంపించడంతో ఆదాయం లేక అనేకమంది అంగన్వాడీ ఉద్యోగులు అనారోగ్యాల పాలై ప్రాణాలు కోల్పోతున్నారని, సుప్రీంకోర్టు అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి గ్రాటి విటీ పెన్షన్ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ అవేవీ ఖాతరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, తప్పనిసరి పరిస్థితుల్లో ఈ అసెంబ్లీ సమావేశాల్లోనైనా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ కు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. అందువల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అందుకు అధికారులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పి. స్వర్ణ నాయకులు సందీప, సాజిదా, కవిత, సవిత తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాల వేదికల వద్ద ఇందూరు చిన్నారుల నృత్య ప్రదర్శన

### నాట్య గురువు పేరిణి సతీష్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కల్చరల్






ఇందూరు పట్టణానికి చెందిన ధనిత్ డాన్స్ అకాడమి నాట్య గురువులు పేరిణి సతీష్ శిష్య బృందం 20 మంది చిన్నారులు అయోధ్య, వారణాసి, అస్సిగాట్లైన పుణ్యక్షేత్రాల వేదికల వద్ద నృత్య ప్రదర్శన చేసి అక్కడి ఆహుతులను అలరించారు. కార్యక్రమ నిర్వహకులు చిన్నారులను అభినందించి జ్ఞాపికలు, ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం నాట్య గురువు పేరణి సతీష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

### జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించిన ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమకపూడి రవికుమార్ అన్నారు. మంగళవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో ఉన్న ఎస్. ఆర్. ప్రైవేట్ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణతో పాటు తరగతి గదులను, ప్రయోగశాలలను, కనీసం అవసరాల కల్పనపై పర్యవేక్షణ చేశారు. కళాశాలలో నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ, పాలనాపరమైన అనుమతులు, పరీక్ష ఫీజుల వసూలు, ఇతర అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, సిబ్బంది, అధ్యాపకులతో సమావేశం అయ్యారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సూచించిన మేరకు ప్రణాళిక బద్దంగా నిర్వహణ జరగాలని ఆదేశించారు. ఏ విధమైన నిర్వహణ లోపాలున్న శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## మున్సిపల్ కార్మికులను వేదిస్తున్న డిప్యూటి కమిషనర్ ను సస్పెండ్ చేయాలి



### బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ పరిధిలో కార్మికులను వేధించే డిప్యూటీ కమిషనర్ను వెంటనే సస్పెండ్ చేయాలని బీ ఎల్ డి యు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు అమలు చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించి పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ పోను కేవలం రూ.14,525ల వేతనాన్ని అమలు చేస్తున్నాయన్నారు. అయినా సరే 100% బహుజన శ్రామిక కులాలకు చెందిన ముఖ్యంగా దళితులైన మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు ఉదయం తెల్లవారు జామున చలిలో వనుకుతూ వర్షంలో తడుస్తూ ఎండాకాలంలో తమ నెత్తురును చెమటగా మారుస్తూ నిజామాబాద్ నగర ప్రజలకు సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికులను అభినందించకపోయినా అవమానిస్తున్న డిప్యూటి కమిషనర్ రాజేందర్ కుమార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులపై డిప్యూటీ కమిషనర్ వేదింపుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం పట్ల మున్సిపల్ కార్మికుల్లో అసంతృప్తి పెరిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించే పరిస్థితికి కారణం కాకూడదని మీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి వర్యులైన రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్మికులు గంట గంటకు ఫోటోలు పెట్టాలని, లోకేషన్ పెట్టాలని వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు.మృతి చెందిన ఔట్ సోర్సింగ్ కార్మికుల కుటుంబలను వారం రోజుల్లో దరఖాస్తు చేసుకుంటే ఐదు నెలలైన డిప్యూటీ కమిషనర్ ఉద్దేశపూర్వకంగానే నియమించడంలేదన్నారు.గత రెండు నెలల ముందు వరకు ప్రతి నెల వేతనాలను కార్పొరేషన్ ఇచ్చేదని డిప్యూటీ కమిషనర్ నిర్లక్ష్యం వల్లనే 15 నుంచి 20 తేదీ వరకు వేతనాలు రాక కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ పై తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రకటించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత,బహుజన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బిఎల్ టీయూ నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, యూనియన్ నాయకులు గంగా శంకర్, రాహుల్, మురళి, శ్రీశైలం, విశ్వనాథ్, డ్రైవర్స్ యూనియన్ నాయకులు నవీన్, ఎల్లయ్య, అబ్దుల్లా, లక్ష్మిణ్, వినోద్, ఆశబాయి, మోహన్ గౌడ్, మహాదేవ్ ల తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత జైపూర్ ఫుట్ కృత్రిమ కాలు శిబిరం ప్రారంభం

### 2009 నుంచి అందిస్తున్న రోటరీ బృహత్తర సేవలలో 30కి పైగా శిబిరాలు

### నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, ఆదిలాబాద్, ధర్మబాద్ ల నుంచి సుమారు 50 మందికి పైగా బాధితుల కొలతల సేకరణ

### శిబిరాన్ని ప్రారంభించిన క్లబ్ అధ్యక్షుడు బీరెల్లి విజయ రావు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోటరీ కృత్రిమ అవయవ కేంద్రం ద్వారా స్థానిక బర్కత్పురా నందుగల రోటరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరం ద్వారా వచ్చిన బాధితులకు కొలతల సేకరణ జరిగిందని రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు తెలిపారు. ఇందులో సుమారు 50కి పైగా బాధితులు శిబిరానికి వచ్చి కొలతలను ఇచ్చారు. వీరికి కృత్రిమ కాలును తయారుచేసిన తర్వాత అందజేయడం జరుగుతుందని అన్నారు. శిబిరంలో కొందరు అనారోగ్య రీత్యా, మరికొందరు డయాబెటిస్, యాక్సిడెంట్ల ద్వారా అనుకోకుండా జరిగిన పరిణామాలకు తమ కాలును కోల్పోవడం జరిగిందని ఈ శిబిరంలో నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, అదిలాబాద్, ధర్మాబాద్ జిల్లాలకు సంబంధించిన బాధితులు ఈ శిబిరానికి వచ్చినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం రోటరీ కృత్రిమ అవయవకేంద్రం ద్వారా ఎందరో బాధితులకు కృత్రిమ కాలును అందిస్తూ వారి జీవనంలో ముందడుగు వేయడానికి ఆశతో పాటు భరోసాను కల్పిస్తుందని అన్నారు. 2009వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు 30కి పైగా శిబిరాలను ఏర్పాటు చేసి ఎందరో అభాగ్యులకు కృతిమకాలను అందిస్తూ రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మరో భరోసాను కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు రామకృష్ణ, జ్ఞాన ప్రకాష్, భరత్ పటేల్, జితేంద్ర మలాని తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై ఎమ్మెల్సీ కవిత పిలుపు మేరకు బోధన్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ చరిత్రను మర్చిపోయిందని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సరికాదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రజాక్,ఎస్సీ ఎస్టీ జిల్లా సభ్యులు పెరిక రామకృష్ణ,కార్మిక విభాగం అధ్యక్షులు రవిశంకర్ గౌడ్,జమలం మాజీ సర్పంచ్ సాయిలు,సయ్యద్,హబీబ్,సాగర్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
11-12-2024


# కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా..?

**కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అక్రమ అరెస్టులా..?**

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్**

**అరెస్టులతో, నిర్బంధాలతో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరు**

**కనీస వేతనం అమలు చేయమంటే అరెస్టులా**

**అక్రమ అరెస్టుల పట్ల సీఐటీయూ ఖండన**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తీసుకుపోవడం చాలా దారుణమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. అర్ధరాత్రి ఇండ్ల దగ్గరకు వచ్చి డోర్స్ కొట్టి నాయకులను అక్రమంగా అరెస్టు పోలీస్ స్టేషన్లో పెట్టడం ఏంటని కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు అంటే ఇదేనేమో అని అనిపిస్తుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అర్ధరాత్రి కార్మికుల ఇళ్లల్లో వెళ్లి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం చాలా దారుణం అని అన్నారు. ఇలాంటి అరెస్టులతో భయపడే ప్రసక్తి లేదని అన్నారు. ఆశ వర్కర్లకు పారితోషికం వద్దు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని 15 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన కనీస వేతనం 18000 రూపాయలు ఆరోగ్య కమీషనర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్ బయలుదేరుతున్న ఆశలను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లు నిర్బంధించడం అన్యాయమని వ్యక్తం చేశారు. ఇండ్లకు వెళ్లి అర్ధరాత్రిలో పోలీసులు అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. అరెస్టులతో, నిర్బంధలతో ఉద్యోగ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వం తెలుసుకోవాలని హితవు పలికారు. కెసిఆర్ పదేళ్ల పరిపాలన నిర్బంధాలతోని సాగిందని అందుకే ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ కార్మికుల పక్షపాతిగా వ్యవహరించాలని కోరారు. వారి శ్రమకు వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయినా కార్మికులను భేషరతుగా తక్షణమే విడుదల చేయాలని ఆమె ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ, రమా, సుకన్య, రేఖ, లక్ష్మీ, సలీమా, సరూప, పద్మ, బలమని, స్వప్న, రేవతి, విజయ, సాహిర, ఆసియా, లావణ్య, వనిత, దివ్య, సబిత, ఇందిరా, లతా, భాగ్య, రేణుక, చంద్రకళ, భారతి, చందన, విజయ తదితరులు అరెస్టు అయ్యారు

# ఆయిల్ ఫామ్ సాగు రైతును సన్మానించిన ఎక్స్ డి హెచ్ వెంకట్ రాంరెడ్డి



**అయిల్ ఫామ్ సాగుతో భవిష్యత్తులో డిమాండ్.**

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతును వెంకట్ రాం రెడ్డి( ఎక్స్ డి హెచ్ డి) సన్మానించారు. ఆయిల్ ఫామ్ సాగుతో భవిష్యత్తులో చాల డిమాండ్ ఉంటుందని రైతులకు తెలియజేశారు. మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో, 10 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతు డివిల్వి ప్రసాద్ ను సన్మానించారు. అనంతరం రైతులకు ఆయిల్ ఫామ్ డిమాండ్ ను వివరించారు. ఈ సందర్భముగా ప్రపంచంలో అత్యధిక దిగుబడి ఇచ్చే నూనె గింజల పంటలలో ఆయిల్ ఫామ్ ఒకటని, భారతదేశం నుండి చమురు తర్వాత ఫామ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటుందని అన్నారు. వంట నూనెలలో దీనివాట, 70% ఉంటుందని. 100 సంవత్సరాల నుండి వంట నూనె డిమాండ్ లో ఎనిబై శాతం దిగుమతి చేసుకుంటేనే ఉంటుందని డివిల్వి తెలియజేశారు. కనుక రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక లాభాలు ఉంటాయని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంటపై ఎక్కువ దృష్టి సాధించి, డ్రిప్పుల పైన, ఆయిల్ ఫామ్ మొక్కలపైన రాయితీఇస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎక్స్ డి హెచ్ డి వెంకట్ రాం రెడ్డి తో పాటు రైతులు ఉన్నారు.

# నిజామాబాద్ జిల్లా బాలబాలికల జట్లకు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ రన్నర్ అప్ ట్రోఫీలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ లో నిజామాబాద్ జిల్లా బాలబాలికల జట్లు రన్నర్ అప్ ట్రోఫీలను అందుకున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఫిజికల్ డైరెక్టర్ ఎం. గంగమోహన్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఆర్మూర్ లో నిర్వహించిన ఈ టోర్నీలో తెలంగాణ రాష్ట్రంలోని 9 పాత జిల్లాల



బాలబాలికల జట్లు ఇందులో ప్రాతినిధ్యం వహించాయి. అయితే బాలికల విభాగంలో వరుస విజయాలతో దూసుకెళ్లిన జిల్లా బాలికల జట్టు ఫైనల్ మ్యాచ్ లో మహబూబ్నగర్ జట్టుతో తలపడింది. హెూరాహెూరీగా సాగిన ఈ మ్యాచ్ లో 4 - 2 పరుగుల తేడాతో ఓటమిని ఎదుర్కొన్న నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచే రన్నర్ అప్ ట్రోఫీని అందుకుంది. అదేవిధంగా బాలుర విభాగంలో వరుస విజయాలతో దూసుకెళ్లిన జిల్లా జట్టు తుది పోరులో మెదక్ జిల్లా జట్టుతో తలపడింది. ఈ రెండు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో మెదక్ జట్టు ఆరు పరుగులు చేసి విజయం సాధించగా నిజామాబాద్ జిల్లా జట్టు ఒక పరుగు చేసి ఓటమిని ఎదుర్కొని ద్వితీయ స్థానాన్ని దక్కించుకొని రన్నర్ ఆఫ్ ట్రోఫీని అందుకుంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎస్పై గోవింద్ చేతుల మీదుగా రన్నర్ అప్ ట్రోఫీని అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కార్యదర్శి నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆలయ ధ్వజస్తంభం కొరకు భారీ విరాళం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం ఉట్ పల్లి గ్రామంలో పునఃనిర్మిస్తున్న శ్రీరామ భక్త హనుమాన్ ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన కొరకు మంగళవారం శ్రీరామ భక్త హనుమాన్ ఆలయ చైర్మన్ బోయి తిరుమలేష్ దాత రూ. లక్ష 25వేల రూపాయల విరాళం అందించారు. స్వామివారి పట్ల తమకున్న భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, బలరాం, వినోద్, శివ, భాస్కర్ ,రాములు,గంగార్,తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు బానోతు రఘురాం**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యులు బానోత్ రఘురాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బానోత్ రఘురాం విద్యారంగాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని కోరారు. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని, యూనివర్సిటీల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి ఉచితంగా మెస్, హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో యూనివర్సిటీ సమస్యల పైన స్పష్టమైన సమస్యలు పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీ కన్వీనర్ రెహమాన్, ఏఐఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ కన్వీనర్ సాయి, కో కన్వీనర్ లు సంజయ్, చందులను, గౌతమ్, మోక్షిత్, రవీందర్, విజయ్, భీమేష్, రాజేందర్, పాల్గొన్నారు.

# సిలబస్ పూర్తి చేసి రివిజన్ చెయ్యాలి

**ప్రిన్సిపల్ ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సిలబస్ పూర్తి చేసి వెంటనే రివిజన్ ప్రారంభించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించే విధంగా అధ్యాపకులను సంసిద్ధం చేయడంతో పాటు 100% ఉత్తీర్ణత కోసం కృషి చేయాలని ఆదేశించారు. సిలబస్ రివిజన్ చేయడంతో పాటు ప్రతి సైన్స్ విద్యార్థికి ప్రయోగశాలలో తగిన శిక్షణ ఇవ్వాలని అన్నారు. శిక్షణకు అవసరమయ్యే ముడి పదార్థాలను కొనుగోలు చేసేందుకు గాను ఇంటర్ బోర్డు డబ్బులు సమకూర్చుతోందని అన్నారు. 90 రోజుల ప్రణాళికను కచ్చితంగా అధ్యాపకులు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. కళాశాల లాగిన్లలో విద్యార్థుల సమాచారం మార్పులు చేర్పులు చేయడానికి మరో అవకాశం ఉందని, నామినల్ రోల్ లలో విద్యార్థుల సబ్జెక్టు చేంజ్, మీడియం చేంజ్, ఫోటో, సంతకము మార్పులు, చేర్పులు చేయడానికి మరో అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. అవసరమైన విద్యార్థుల సమాచారాన్ని వెంటనే సరిదిద్దాలని అన్నారు. ఈ సమాచారాన్ని వెంటనే విద్యార్థులకు చేరవేసి సరైన సమాచారాన్ని క్రోడీకరించి కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. కళాశాల కార్యాలయ సిబ్బంది అన్ని రిజిస్టర్ లను పూర్తి చేసేలా



ప్రతి విషయంపై ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి స్వయంగా పర్యవేక్షించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. అలాగే విద్యార్థులలో యాంటీ డ్రగ్స్ విషయంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, అలాగే విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన వారికి మానసికంగా సంసిద్ధులం చేసేందుకు టెలిమానాస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి కళాశాలలో తాను ఆకస్మిక తనిఖీలు చేసి నివేదికలను రూపొందిస్తున్నామని అన్నారు. జిల్లా ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి కళాశాలలో ప్రణాళికబద్ధంగా పనిచేయడంతో పాటు అత్యధిక శాతం ఉత్తీర్ణతను సాధించేందుకు అధ్యాపకులను సంసిద్ధం చేయాలని, ఇందుకు ప్రిన్సిపాల్ లు అధ్యాపకులు, సిబ్బంది పై తమ వ్యక్తిగత పర్యవేక్షణను పెంచాలని సూచించారు.

# వైభవంగా కవితా పోటీల విజేతలకు బహుమతులు

**ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేసిన డీఈఓ అశోక్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో నగరంలోని బాల్భవన్ లో జిల్లాస్థాయి కవిత పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధాన సభ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిజాంబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో సాహిత్యం గొప్ప పాత్రను పోషిస్తుందని సృజన శీలత విద్యార్థులని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావు అధ్యక్షతన ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కవిత రచన పోటీ విజేతల బహుమతుల కార్యక్రమం జరిగింది.

# విగ్రహాలు మారిస్తే చరిత్ర మారదు



టైమ్స్ అప్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో, చరిత్ర నిర్మాణంలో పాల్గొననివారు మొదట చేయాలనుకునే పని చరిత్రను చెరిపేయాలనుకోవడం. అది కుదరని పక్షంలో దానిని వక్రీకరించడం. ఇప్పుడు తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పనులివే. పట్టుబట్టి మరీ తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చే దుస్సాహసానికి పూనుకున్నది రేవంత్ ప్రభుత్వం. ఈ దుర్ఘటన ఎంతోమంది తెలంగాణవాదులను బాధించింది. సమైక్య పాలనలో ఇక్కడి నేల అడుగడుగునా విస్మరణలకు గురైన సందర్భంలో ఎగసిన తెలంగాణ బిడ్డల పునరుత్థాన కేతనంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపంలో నిలిచింది. ఇక్కడి సంస్కృతి ప్రతి సందర్భంలో అవమానాలకు గురవుతుంటే ఈ బిడ్డలు చేసుకున్న ధిక్కార ప్రకటన తెలంగాణ తల్లి. మరోవైపు తెలంగాణకే సొంతమైన మట్టివాసనల పరిమళం బతుకమ్మను ఇపుడు విగ్రహం నుంచి తొలగించడం హేయమైన చర్య. ఇది ఇక్కడి ఆడబిడ్డల సాంస్కృతిక వారసత్వాన్ని కనుమరుగు చేయడమే. ఆ లోటును కాంగ్రెస్ హస్తం ఎప్పటికీ భర్తీ చేయలేదు. మరో పక్క తెలుగు తల్లి చేతిలోని పూర్ణకుంభం స్థానికత్వానికి గుర్తే కదా. మరి తెలంగాణ తల్లెందుకు తన ఆనవాళ్లను కోల్పోవాలి. ప్రతీకలను తీసుకునేది ఒక ప్రాంతంలోని ఉన్నత విలువలను, అంశాలను గొప్పగా బయటి ప్రపంచానికి చూపేందుకు పుట్టిన గడ్డను మాతృసమానంగా చూసే సంస్కృతి మనది. అది ఊరు, రాష్ట్రం, దేశం ఏదైనా తల్లిగా భావిస్తాం. మొత్తం భూమండలాన్నే భూదేవత అని కొలుస్తాం. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పిస్తాం. ప్రేమ గల్ల తల్లి కోసం త్యాగాలకు వెనుకాడం. అటువంటి తల్లికి రూపం ఇచ్చి పూజించుకోవడం కొత్తకాదు. అనాదిగా వస్తున్న సంప్రదాయమే. స్వాతంత్ర్యానంతరం భారతమాతకు ఎందరో మహానుభావులు మేధస్సును రంగరించి భారతమాత రూపమిచ్చారు. చేతులకు గాజులు, మెడలో ఆభరణాలు, తలపై కిరీటంతో భారతమాతను దేవతామూర్తిగా సకల సౌభాగ్యాలతో తయారు చేశారు. ధీరత్వానికి, వీరత్వానికి ప్రతీకగా దుర్గామాత రూపంలో భారతమాతను పూజిస్తుంటాం. భారతమాతకు జై అనే నినాదం వినిపించినా, ఆలపించినా ఉద్వేగానికి గురవుతాం. భారతమాత విగ్రహానికి భారతదేశం సుసంపన్నమైన దేశంగా, వీరత్వంతో, ధీరత్వంతో ప్రపంచంలో వెలుగొందాలనేది విగ్రహ రూపకర్తలైన మహనీయుల ఉద్దేశం. ఇలా దేశంలోని ఏ రాష్ట్రమాత విగ్రహం చూసినా దేవతా మూర్తిగానే దర్శనమిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా ఏ రాష్ట్రమాతను చూసినా వైభవం ఉట్టిపడేలా ఉంటుంది. కానీ అద్భుతంగా విలసిల్లిన తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో కొత్త విగ్రహం ప్రతిష్ఠించడం, ఆ ప్రతిమ దీనస్థితిని ప్రతిబింబించేలా ఉన్నదంటూ అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పుట్టపాక గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి ప్రాముఖ్యతను తెలియజేస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు జై తెలంగాణ జై కేసీఆర్ తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ గారి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలని గ్రామంలో ప్రజలు ఊరురా కెసిఆర్ అంటే తెలంగాణ అంటే కెసిఆర్ నినాదంతో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేక నిర్వహించారు.. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు దేప విప్లవ రెడ్డి బి. ఆర్. ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆడెపు పరదేశి,%ూరాజూ% వైస్ చైర్మన్ చెన్నోజు బ్రహ్మాచారీ, అయితరాజు రాములు,బి.ఆర్.ఎస్ మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఆడెపు సురేష్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క గాలయ్య, కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుక్క బిక్షం కోశాధికారి గంగాదేవి స్వామి, %ూజ% మండల నాయకులు పిట్ట పెంటయ్య, ఎలా దామోదర్, కుకూడాల నర్సింహా, సుక్క శంకర్, సమ్ము మైనార్టీ నాయకులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఆదిత్య, చేనేత కార్మిక సంఘము అధ్యక్షులు వర్కాల వెంకటేష్, ప్రజా చైతన్య వేదిక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజం శ్రవణ్, కొలను వెంకటేష్, రేలగడ్డ భాస్కర్,బొల్లపల్లి వెంకటేష్, ఈదుల నవీన్,కానుగుల గణేష్, సుక్క తిరుపతి, పిట్ట మల్లేష్, కోట సాంబా,బొమ్మకంటి అనిల్ తదితరులు పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 11-12-2024
4

# తెలంగాణ అస్థిత్వాన్ని,వారసత్వాన్ని,భావోద్వేగాలను ఒక జీవోతో మార్చలేరు

**మనకు మాత్రమే ప్రత్యేక పండుగ అయిన బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి దూరం చేశారు**

**ప్రభుత్వం గుర్తించిన 9 మంది కవులు, కళాకారుల్లో ఆడబిడ్డలకు స్థానం లేదా..?**

**సదా లక్ష్మి, బెల్లి లలిత, మాభూమి సంధ్య, చాకలి ఐలమ్మ, విమలక్క, పీవోడబ్ల్యూ సంధ్యను ఎందుకు గుర్తించలేదు..?**

**సచివాలయంలో మహిళా విగ్రహం పెట్టారు కాబట్టి ఇక మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వరా..?**

**తెలంగాణ ఆడబిడ్డలు ఎప్పుడూ కూలీనాలి చేసుకుంటూనే ఉండాలా..?**

**ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి**

**తెలంగాణ భవన్ లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పార్టీ పిలుపు మేరకు మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనేక మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి తెలంగాణ భవన్ లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మకు ప్రతీక అయిన తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి తెలంగాణ వారసత్వాన్ని రూపుమాపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి అస్థిత్వాన్ని, వారసత్వాన్ని, ప్రజల భావోద్వేగాలను కేవలం ఒక జీవోతో మార్చలేరని తేల్చిచెప్పారు. తెలంగాణ తల్లి చేతిలో ఉన్న జొన్నలు, మక్కలు తెలంగాణకు ప్రతిక అని ముఖ్యమంత్రి అంటున్నారని, కానీ అవి ఇతర రాష్ట్రాల్లో పండవా..? అని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల్లోనూ అవి పండుతున్నప్పుడు మరి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త విగ్రహంలో ఏం ప్రత్యేకత ఉన్నదని అడిగారు. ప్రపంచంలో మనకు మాత్రమే ప్రత్యేక పండుగ అయిన బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి మాయం చేసి ఆ స్థానంలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును పెట్టి ఇదే తెలంగాణ తల్లి అనడం చాలా దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యను ప్రతి ఒక్క తెలంగాణవాది ఖండిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా తొమ్మిది మంది కవులు, కళాకారులను సన్మానించడమే కాకుండా ఇంటి స్థలం, రూ. కోటి ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం సంతోషమే కానీ అందులో మహిళలకు స్థానం లేదా అని ప్రశ్నించారు. కవులు, కళాకారులను గుర్తించడంలో ఆడబిడ్డలు ఎక్కడ..? అని ప్రశ్నించారు. "విమలక్క, పీవోడబ్ల్యూ సంధ్య, మా భూమి సంధ్య, బెల్లి లలిత, మల్లు స్వరాజ్యం, సదాలక్ష్మి మీకు గుర్తుకు లేదా..? మహిళలకు ఏమో విగ్రహాలు పురుషులకేమో వరాలిస్తున్నారు.. ఇది చాలా అన్యాయం... సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టారు కాబట్టి ఇక మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వరా అని నిలదీశారు. తెలంగాణ తల్లి రూపం బీద తల్లి రూపమని ముఖ్యమంత్రి అంటున్నారని, అంటే తెలంగాణలో కూలినాలి చేసుకునే బీద ప్రజలు ఎప్పటికీ కూలీలు గానే ఉండాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమా అని ప్రశ్నించారు. వాళ్లు గొప్ప వాళ్ళు కావాలని అనుకోకూడదా అని అడిగారు. కాగా, "అమ్మను చూస్తే ఒక స్ఫూర్తి పొందే విధంగా ఉండాలి కానీ అలా స్ఫూర్తిదాయకంగా మన సంప్రదాయానికి ప్రతీక అయినా బతుకమ్మను చేతిలో పట్టుకుని ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ తల్లిని పెట్టుకోవడం వల్ల ప్రజల మనసులు నొచ్చుకున్నాయన్నారు. తన ప్రసంగంలో ఒక్క సామాన్య మహిళల పేరు కూడా తీయని సీఎంను మేము ఎలా నమ్మాలి అని అడిగారు. సచివాలయంలో పెట్టిన కాంగ్రెస్ తల్లిని తిరస్కరిస్తున్నామని ప్రకటించారు. ఉద్యమకారులను అవమానించవద్దని సూచించారు. ఈ తెలంగాణలో ఉద్యమకారులతో పెట్టుకున్న ఎవ్వరు కూడా బాగుపడలేదని హెచ్చరించారు. ఆ విషయం నీ గురువు చంద్రబాబు నాయుడుకు తెలుసు.. ఆయన దగ్గర నుంచి నేర్చుకో అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆశా వర్కర్లను గౌరవంగా ప్రగతి భవన్ కు పిలిపించి మాట్లాడి వారి వేతనాలను పెంచారని, కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం ఆశా వర్కర్ల మీద దాష్టికం జరుగుతుంటే చూస్తూ ఊరుకున్నారని అన్నారు. ఒకపక్క పేద తల్లి విగ్రహాన్ని పెట్టామని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఆశా వర్కర్ల మీద దాష్టకం చేశారని ధ్వజమెత్తారు.

## తల సేమియా బాధితులకు న్యూట్రిషన్ కిట్స్, అన్నదాన కార్యక్రమం



**ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజశ్రీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ లోని రెడ్ క్రాస్ లోగల తలసేమియా వార్డులో తలసేమియా పిల్లలకు న్యూట్రిన్ కిట్స్ అందచేసి అన్నదానం కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజశ్రీ ముఖ్య అతిథిగా హాజరై ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందుకు సహకరించిన న్యూట్రిన్ కిట్స్ దాత జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ జోన్ 12 అధికారి జిల్కర్ నయన్, అన్నదాన దాత ఇందూర్ మదర్ హుడ్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ కరిపే తేజస్వి, ఎం. డి. కరిపే అక్షయ్ ని అభినందిస్తూ రెడ్ క్రాస్ చేపడుతున్న రక్త దాన శిబిరాలు, ఎన్నో సేవ కార్యక్రమాలను కొనియాడారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చెయ్యాలని పిలుపునిచ్చారు.%ఎ%ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపే రవీందర్, మోపాల్ మండల ఛైర్మన్ వెంకటేశ్వరులు, తలసీమియా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విన్ కుమార్ రెడ్డి, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, పి.ఆర్.ఓ బి. రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహం మారిస్తే చరిత్ర మారదు



టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో నారాయణపూర్ మండల కేంద్రంతోపాటు సర్వేల్ పుట్టపాక గ్రామాలలో తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతిష్టించిన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి మన తల్లి పట్ల ఉన్న గౌరవాన్ని వ్యక్తం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ మార్పులపై నిరంకుశ వైఖరిని ఖండించడం జరిగింది ఈ కార్యక్రమంలో నరి నరసింహ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నారాయణపూర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం తెలంగాణ బిక్షం ప్రధాన కార్యదర్శి ఎడ్ల సత్తయ్య మాజీ సర్పంచులు కట్టెల బిక్షపతి మైల యాదవ రెడ్డి సీనియర్ నాయకులు మన్నె ఇంద్రసేనారెడ్డి పల్లె పుష్పాలు రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల జంగయ్య జింకల కిరణ్ జనగాం తిరుమలేష్ గుడిమల్కాపురం శ్రీను గంగాదేవి సత్తయ్య చెరుకుపల్లి బీరయ్య బోడరాజు కత్తుల గాలయ సోమన బోయిన చందు యాదవ్ రాసాల వెంకటేష్ సిరిపంగి గాలయ కొంపెల్లి నరసింహ వర్ధము నాగార్జున చిలువేరు ముత్యాలు శంకర్ చింతకింది ఉష ముగుదాల రమేష్ కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికకి క్షీరాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మునుగోడు నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నారాయణపురం మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ , ఉప అధ్యక్షులు నలపరాజు నర్సింహ , మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి , బి ఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ , గుజ్జ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ వీరమాళ్ళ లింగయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమళ్ల జంగయ్య గౌడ్ , రామలింగేశ్వరస్వామి ఆలయ మాజీ చేర్మేన్ వెనుముల జగన్ రెడ్డి , శివాలయ మాజీ చేర్మేన్ వర్దం నాగార్జున , ఊడుగు పెంటయ్య , కొలను ప్రతాప్ , కట్టెల సత్తయ్య , ఈసం సుబయ్య , చిలకరాజు బుగ్గయ్యా , కట్టెల శివయ్య , పగిల్ల సురేష్ , చిలక రాజు శ్రీను , సికీలమెట్ల గణేష్ , సికిలమెట్ల వెంకటేష్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరలున్నారు.

## మొగుళ్ళపల్లిలో ప్రారంభమైన మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు


టైమ్స్ఆఫ్ వార్త-మొగుళ్లపల్లి:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ అధికారి సునీత, తహసిల్దార్ సునీత, ఎంపీడీవో మహబూబ్ హుస్సేన్, ఎంఈఓ కుమారస్వామి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ పాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాజయ్య, మొగుళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి నరేష్ లు హాజరై, సిఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుణ్యానికి, మానసికొల్లాసానికి ఉపయోగపడతాయన్నారు. అలాగే క్రీడలు స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని, క్రీడల్లో గెలుపోటములు సహజమనీ తెలిపారు.

# రోడ్డుపై పడిపోయిన నిత్యావసరాల సంచిని బాధితుడికి అప్పగించిన ట్రాఫిక్ పోలీస్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

బైక్ లో వెళ్తుండగా రోడ్డుపై పడిపోయిన నిత్యవసరాల సంచిని నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆ బాధితునికి అప్పగించారు. మంగళవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో కోర్టు చౌరస్తాలో ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పైన వెళ్తూ సుమారు రూ.2వేల విలువ గల నిత్యావసర సరుకులు సంచి మోటార్ సైకిల్ పైన నుంచి పడిపోగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాటిని కమాండ్ అండ్ కంట్రోల్ సి సి కెమెరాల ద్వారా మోటార్ సైకిల్ నీ పరిశీలించగా కొత్త మోటార్ సైకిల్ వుండి రిజిస్ట్రేషన్ కాకపోవడం వలన తదుపరి సంచిలో వెతకగా అందులో పాత బిల్ చిట్టి ఉండటంతో ఆ బిల్ ఆధారంగా అతని అడ్రస్ తెలుసుకొని బాధితుడికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్, సిబ్బంది ద్వారా ఆ సంచిని బాధితునికి అందజేశారు.

## ఎడపల్లిలో ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఆశవర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని నిరసిస్తూ,దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికై చలో హైదరాబాద్కు పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్కు వెళ్లే ఆశవర్కర్లను ముందస్తుగా ఎడపల్లి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈసందర్భంగా ఆశావర్కర్ల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాజమణి మాట్లాడుతూ... ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చలో హైదరాబాద్కు వెళుతున్న వారిని ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామి కమన్నారు. ఆశాకార్యకర్తల వేతనాలు ప్రస్తుతం 9000 రూపాయలు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా అధికారం రాగానే18000రూపాయల వేతనంతో పాటు ఈఎస్ఐ,పిఎఫ్,హెల్త్ ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడి వెళ్తున్న వారిని అరెస్ట్ చేయడం విడ్డూరమన్నారు. ఇకనైనా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.

## నూతన అంబులెన్స్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం లో ఎమ్మెల్యే గారి క్యాంపు ఆఫీస్ దగ్గర నాలుగు మండలల కు సంబందించి తిరుమలగిరి, నాగారం, అర్వపల్లి, మద్దిరాల, 108 నూతన వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన మన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్.రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు ప్రజల ప్రాణాలకు రక్షణ కవచంలా ఉండే అంబులెన్స్ వాహనాలను ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో గతంలో ఉన్న వాహనాలు కాలం చెల్లడంతో కొత్త వాహనాలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లికి నిరసన పాలాభిషేకం

**తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ గారి పిలుపు మేరకు తుంగతుర్తి మండలం వెలుగుపల్లి లో బి .ఆర్.ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో నల్లభ్యాడ్జిలు ధరించి నిరసన తెలియచేస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ నాలుగు కోట్లమంది ఉద్యమాల వెల్లువలో.......రూపుది ద్దుకొన్న తెలంగాణ తల్లిరూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు చేయడం హేయమైన చర్య అన్నారు.. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్.. గ్రామాశాఖ అధ్యక్ష. కార్యదర్శులు. రాములు. యాకోబ్. మండలనాయకులు గుడిపాటివీరయ్య గ్రామానాయకులు. చిట్యాల మల్లయ్య. శ్రీహరి. తుప్పతురి వెంకన్న. సోమేశ్. పరమేష్.. లింగయ్య. తదితరులు పాల్గొని నిరసన తెలియచేసారు

## ప్రభుత్వ పాఠశాల లో సొంత డబ్బులతో 10వ తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణి

**ఉపాధ్యాయుడు కనపర్తి శ్రీనివాస్**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం లోని జడ్.పి.హెచ్.ఎస్ బండ రామారం పాఠశాలలో మంగళవారం నాడు పదవ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కడపర్తి శ్రీనివాస నాయుడు తన సొంత ఖర్చుతో వార్షిక పరీక్షల సన్నద్ధత కొరకు భౌతిక శాస్త్ర మెటీరియల్ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి మండల ఎస్సై క్రాంతి కుమార్ గారు హాజరై 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేసి వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా జీవితంలో ఉన్నత ఆశయాలు ఏర్పరచుకొని వాటి లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకన్న, పి కోటయ్య, గీత ,సుజాత, హాకిం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుపై హామీని నిలబెట్టుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిసిసి కార్నర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తూ, నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని చెప్పినా, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తైన బీసీ సబ్ ప్లాన్ పై ఎలాంటి కార్యచరణ చేపట్టకపోవడం అంటే ఇది బీసీలను మభ్య పెట్టడమే అవుతుందని ఆరోపించారు. బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరించడం బాధాకరమని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు పై చర్చించి, బీసీ సబ్ ప్లాన్ పై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, బీసీ సీనియర్ నాయకులు శాఖపురి భీమ్సేన్, మాదన బోయిన రాజన్న యాదవ్, గోలివాడ వంశీ, షేక్ సల్మాన్, ఆకుల రాజు లు పాల్గొన్నారు.

## మెరుగైన పనితీరుతో లక్ష్యాన్ని చేరుకోవడం సులువు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉద్యోగులందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం తోపాటు తమ పని తీరును మెరుగుపరచడం వలన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ చైర్మన్,ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలలో భాగంగా మంగళవారం ఏరియాలోని కేకే 5గనిపై మూడు బదిలీల్లో మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమం,ఫైనాన్స్ తదితర విషయాలను కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, కంపెనీకి ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలు, సాధించాల్సిన పనులను సైతం చర్చించారు. ఈసందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులందరు కంపెనీ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఈ అండ్ ఎం డిజిఎం వై వెంకటరమణ, ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్విఎస్కే ప్రసాద్, డిజిఎం రాజన్న, డివైపిఎం ఎండి ఆసిఫ్, కేకే 5గని మేనేజర్ ప్రవీణ్ వి ఫాటింగ్, గని సేఫ్టీ అధికారి రమేష్, సంక్షేమ అధికారి కార్తీక్, గని అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నోముల రాజేందర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నోముల రాజేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 3806 ఓట్లతో గెలుపొందారు. ఈసందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ, తనకు లభించిన పదవి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేస్తూ, జిల్లాలో పార్టీ, యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనకు సహాయ సహకారాలు అందజేస్తున్న చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ లకు, సహకరించిన యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చేవరకు బీఆర్ఎస్ విశ్రమించదు

### ఎంపీ రవిచంద్ర, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

తెలంగాణ రాష్ట్రం, ప్రజల ప్రయోజనాలు, న్యాయమైన హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంతో తమ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంగళవారం ఆయన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు తమ పార్టీ మొదటి నుంచి కొట్లాడుతూనే ఉందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రధాని నరేంద్ర మోడీని గతంలో పలుమార్లు కలిసి కోరడం, లేఖలు రాయడం జరిగిందన్నారు. అదేవిధంగా వినోద్ కుమార్, కల్వకుంట్ల కవిత లోకసభ సభ్యులుగా ఉన్నప్పుడు సంబంధిత మంత్రులు, అధికారులను కలిసి డిమాండ్ చేయడం, వినతిపత్రాలు అందజేశారని వివరించారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కేసీఆర్ 160ఎకరాల భూమిని కూడా కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు గతంలో హామీనిచ్చిన మేరకు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా సోమవారం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరామని తెలిపారు. కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పే వరకు బీఆర్ఎస్ విశ్రమించదని, పార్లమెంట్ లోపల, బయట పోరాడుతుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు. వ్యాగన్ రిపేర్ సెంటర్, వచ్చే కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలలో 60శాతం స్థానికులకే ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభలో అడుగుపెట్టకుండా అరెస్టులు చేయడాన్ని ఎంపీ రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. మోడీ-అదానీ ఫోటోలతో ఉన్న టీ షర్ట్ ధరించి రాహుల్ గాంధీ పార్లమెంట్ లో అడుగుపెట్టడాన్ని ఆయన ప్రస్తావిస్తూ, అదే తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అదానీ-రేవంత్ రెడ్డి ఫోటోలున్న టీ షర్ట్స్ వేసుకుని వస్తే గేట్ వద్దనే అడ్డుకుని అరెస్టులు చేయడంలో అర్థమేమిటో ప్రజలు గ్రహించారని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి కానీ..

# తల్లులను మార్చడం పెద్ద తప్పు



### మాజీ ఎమ్మెల్సీ వి. గంగాధర్ గౌడ్

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రతిసారి ఎన్నికల్లో ప్రభుత్వాలు మారిన పరిస్థితుల్లో తల రాతలు మారాలి కానీ తల్లులను మార్చడం అతి పెద్ద తప్పుగా భావిస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ వి. గంగాధర్ గౌడ్ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆసన్నగారి జీవన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్చి తెలంగాణ సచివాలయంలో ప్రతిష్టించినందుకు గానూ నిరసనగా పార్టీ జిల్లా కార్యాలయంలో నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గం ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాల వేసి నిరసన తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ వి. గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆలిని మార్చిన దుర్మార్గులు ఉంటారు కానీ తల్లిని మార్చిన మూరు[illegible]లు ప్రపంచంలో ఎక్కడా లేరని ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో వేల కొద్దీ తెలంగాణ తల్లి విగ్రహాలను ఊరూరా ఏర్పాటు చేశారని, ఎవరు అభ్యంతరం చెప్పారని తెలంగాణ తల్లి రూపాన్ని మార్చారు..? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా తలరాతలు మారాలి తప్ప తల్లులను మార్చడం అతిపెద్ద తప్పు అని అన్నారు.

ప్రభుత్వం మారితే తెలుగు తల్లి మారిందా..? కాంగ్రెస్ నుంచి బిజెపి వస్తే భారతమాత మారిందా..? కాంగ్రెస్ నుంచి బిజెపి వస్తే భారతమాత మారిందా..? చెప్పండి అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. అనంతరం నగర మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ.. బతుకమ్మను మాయం చేయడం తెలంగాణ అస్తిత్వం పై జరుగుతున్న దాడికి పరాకాష్ట, యావత్ జాతికి జాగృతి పరచిన తెలంగాణ తల్లి ఒక పార్టీకో, వ్యక్తికో సంబంధించినది కాదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆస్తిత్వానికి చిహ్నాలు అయిన బతుకమ్మను, బతుకమ్మ చీరలను, బతుకమ్మ ఆటపాటలను చెరిపి రానున్న రోజుల్లో తెలంగాణను మాయం చేసే కుట్రలకు తెగబడుతున్నదన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ విఠలావు మాట్లాడుతూ.. తెలంగాణ విగ్రహరూప కల్పన 2007 సంవత్సరంలో కొన్ని నెలల పాటు కవులు కళాకారులు మేధావులు పండితులతో చర్చించి ఉద్యమానికి ప్రతీకగా కేసీఆర్ మన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపకల్పన చేశారన్నారు . ఆ సమయంలో కేంద్రంలో, రాష్ట్రంలో మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కదా మరి అప్పుడు మార్చలేని విగ్రహాలను ఇప్పుడు ఎందుకు మారుస్తున్నారు..? అని ప్రశ్నించారు దీని వెనుక ఏ విధమైన కుట్ర దాగి ఉందో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సిర్ప రాజు, రామ్ కిషన్ రావు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు:లి సుదాం రవి చందర్, సత్య ప్రకాష్, సుజిత్ సింగ్ ఠాకూర్, నవీద్ ఇక్బాల్, తెలంగాణ శంకర్, శేఖర్ రాజు, మీసాల శంకర్, చింతకాయల రాజు, ఎండల ప్రసాద్, మాకు రవి, జమాల్పూర్ రమేష్, అనిల్, ప్యాట సంతోష్, మహేందర్, విజయ్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అత్యుత్తమ క్రీడా ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదగాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

క్రీడాకారులు క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం సిఎం కప్-2024 పోటీలలో భాగంగా జిల్లాలోని నస్పూర్ మండలంలో గల ప్రాణహిత స్టేడియంలో నిర్వహించిన మున్సిపల్ స్థాయి క్రీడా పోటీలకు జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జిఎం ఎల్వి సూర్యనారాయణ లతో కలిసి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, క్రీడా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్రీడల కోటా క్రింద అన్ని ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి, ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడం జరుగుతుందని తెలిపారు. సిఎం కప్ పోటీలలో భాగంగా డిసెంబర్ 7, 8న గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి, ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి, డిసెంబర్ 12న జరుగనున్న మండల, మున్సిపాలిటీల స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను డిసెంబర్ 16 నుండి 21వ వరకు జరుగనున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన అందించిన వారికి తగు శిక్షణ అందించి, అంతర్రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారులను మరింత ప్రోత్సహించడం జరుగుతుందని, క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శనతో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అధికారులు, పిఈటి లు, పిడి లు, సీనియర్ క్రీడాకారులతో ఏర్పాటు చేసిన మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో కృషి చేసి, క్రీడాపోటీలు సమర్థవంతంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. క్రీడలతో శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని, చేసే పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, కలిసి పని చేయడం, స్నేహభావం, గెలుపుఓటములను సమానంగా తీసుకోవడం తెలుస్తుందన్నారు. యువత మాదక ద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు లోను కాకుండా పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్, నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్, చైర్ పర్సన్ వేణు, మండల విద్యాధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కవులను సన్మానించిన శ్రీనివాస్



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులని ప్రభుత్వం గుర్తించడం గర్వకారణం అని తెలంగాణ రాష్ట్ర కురుమ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ దయ్యాల శ్రీనివాస్ కురుమ అన్నారు. సోమవారం సచివాలయంలో పాశం యాదగిరి, ఎక్కా యాదగిరి రావులకు ఫుచర్ సిటీలో 300 గజాల ఇంటి స్థలం,రూ.కోటి నగదు, తామర పత్రం అందిస్తామని సీఎం ప్రకటించడం హర్షనియమన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున గన్ పార్క్ దగ్గర పాశం యాదగిరి, ఎక్కా యాదగిరి రావులకు మోటికే చంద్రశేఖర్, పలువురు ఉద్యమకారులు,జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు.పుష్పగుచ్ఛం, శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడకంచి వెంకటేష్, కౌడే సమ్మయ్య, మోటికే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నీతి నిజాయితితో పోలీస్ విధులు నిర్వర్తించాలి

### పోలీసు విధులు సవాళ్లతో కూడినది రామగుండం

### పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్

### నూతన సాయుధ దళ కానిస్టేబుల్ లకు దిశా నిర్దేశం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఉన్నత చదువులు చదివి, పోలీస్ ఉద్యోగ ప్రయత్నంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని, పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిన ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలని, కష్టపడి సాధించిన ఉద్యోగానికి సార్ధకత తీసుకురావాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి సూచించారు. మంగళవారం నూతన సాయుధ దళ (ఏఆర్) కానిస్టేబుల్ లతో రామగుండం మండలం కమీషనరేట్ కార్యాలయంలోని సమావేశ హాల్ లో ఏఆర్ పోలీసు విధులు గురించి, క్రమశిక్షణ తదితర అంశాల గురించి ఆయన దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,ఎంచుకొన్న, చేస్తున్న ఉద్యోగంలో విధులు గర్వంగా నిర్వర్తించాలని,ఈ ఉద్యోగాల్లో ఉన్నంత సమయం క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా, నిబద్ధతతో నిర్వహించాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, సమయపాలన పాటిస్తూ, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ, అధికారుల మన్ననలు పొందాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తెలిపారు. అర్మ్డ్ ఫోర్సు సిబ్బంది అన్ని రకాల విధులు నిర్వహించడం జరుగుతుందని, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినప్పుడు సమయానుకూలంగా ఎలా ప్రవర్తించాలి, గార్డ్ డ్యూటీ విధులు , విఐపి లకు పిఎస్ఓ లుగా విధులు, బిడిటీమ్స్, బాంబు స్క్వాడ్ విధులు, ఎస్కార్ట్ డ్యూటీ లు, స్పెషల్ పార్టీ విధులు, ఇతర ముఖ్యమైన బందోబస్తు డ్యూటీ లు చేసేటప్పుడు ఎలా ప్రవర్తించాలి, ప్రజలతో మర్యాదగా ఎలా మాట్లాడాలి, ప్రవర్తించాలి అనే అంశాలు వివరించారు. ఆడ మగ అనే తేడా లేకుండా విధులు నిర్వహించాలని, పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు.అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని,క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి, నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ , నీతి నిజాయితి నిబద్ధతతో ఎలాంటి ప్రలోబాలకు గురికాకుండా పనిచేసి పోలీస్ వ్యవస్థకు, కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏఆర్ ఏసిపి లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్ లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆత్మీయ పరామర్శ



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ రాజ్ న్యూస్ రిపోర్టర్ మట్ట దుర్గ ప్రసాద్ తండ్రి కనకారావు మంగళవారం మరణించారు. ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వారి స్వగృహానికి వెళ్లి కనకారావు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి,కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.తక్షణ సాయంగా రూ.25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఉంటుందని భరోసానిచ్చారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
11-12-2024


# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కోనసాగింపు

## అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్,(ఐజి) మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగిందన్నారు. మద్యం సేవించి వీధుల్లో, రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంతో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు డిసెంబర్ 01, 2024 నుండి జనవరి 01, 2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందన్నారు. భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించామన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల నుండి అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లు వినియోగించాలో ఉన్నాయన్నారు. ఈ నిషేధాజ్ఞలు డిసెంబర్ 01,2024 నుండి జనవరి 01,2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం, పరిమితి అవకాశం ఉందన్నారు. భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జెఎన్‌టియూ హెచ్ యూనివర్సిటీలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ మెన్ టీం ఎంపిక

## ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి



జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ మెన్ టీం ఎంపిక చేయడం జరిగింది. సెలక్షన్ ప్రక్రియలో సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జనవరి 8వ తేదీ నుండి 11 వరకు వెల్ టెక్ యూనివర్సిటీ చెన్నైలో జరిగే సౌత్ జోన్ చాంపియన్షిప్ లో ఈ జట్టు పాల్గొననున్న ట్లు సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ దిలీప్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ఫీజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్. సెలక్షన్ కమిటీ మెంబర్ గా చెస్ చీప్ ఆర్ బిటరిఎస్ సుబ్బరాజు వ్యవహరించారు. వివిధ కళాశాల నుండి దాదాపు 50 మంది క్రీడాకారులు సెలక్షన్ లో పాల్గొనడం జరిగింది.

# పంచాయతీ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో అభ్యంతరాలు తెలుపండి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో గుర్తించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ఎన్నికల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలోని 311 గ్రామపంచాయతీలలో 2 వేల 730 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 4 లక్షల 57 వేల157 మంది జనాభా ఉండగా 3 లక్షల 84 వేల 746 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 650 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలలో 2 వేల 574 పోలింగ్ కేంద్రాలు, 141 తాత్కాలిక, 15 ప్రైవేట్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి డిసెంబర్ 12 లోగా ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే స్వీకరించాలని, 13న అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, 16న తుది జాబితా ప్రచురణ కొరకు ఆమోదం పొంది, 17న పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సు సరిపడా అందుబాటులో ఉన్నాయని, బ్యాలెట్ పేపర్ల ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ ను గుర్తించడం జరిగిందని, డివిజనల్, జిల్లా స్థాయిలో ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు.

# బీరంగూడ వాటర్ బోర్డ్ ఏఈ ప్రవీణ్‌ను కలిసిన ఈర్ల రాజు ముదిరాజ్



టైమ్స్ఆఫ్ వార్త- అమీన్పూర్:

అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట్, పటేల్ గూడా గ్రామాల పరిధిలోని కాలనీలకు మిషన్ భగీరథ డ్రింకింగ్ వాటర్ కలెక్షన్ కొరకు అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో బీరంగూడ వాటర్ బోర్డ్ ఏఈ ప్రవీణ్ కుమార్ ను కలిశారు. ఈ సందర్భంగా కలిసి కాలనీలో జియోట్యాగ్ చేసిన ఇండ్లకు నల్లా కనెక్షన్లు అతి త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా జియో ట్యాగ్ చేయని ఇండ్లకు, అపార్ట్మెంట్స్ కు జియో ట్యాగ్ చేయాలని ఏఈని కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు వాటర్ బోర్డు ఏఈ ప్రవీణ్ కుమార్, ఉన్నత అధికారులతో మాట్లాడి అమీన్పూర్ మండలంలోని కాలనీ ప్రజలకు అతి తొందరలో డ్రింకింగ్ వాటర్ ఇవ్వాలని వాటర్ బోర్డు అధికారులను ఆదేశించారు. ఎంపీ అధికారులకు చెప్పడంతో వాటర్ బోర్డు ఏఈ ప్రవీణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ ఒకటి రెండు రోజుల్లో కిష్టారెడ్డిపేట్ ద్వారకా నగర్, బృందావనం కాలనీ, మేయర్ వల్లి కాలనీలకు వాటర్ సప్లై ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మిగతా కాలనీలకు దశలవారీగా జియో ట్యాగ్ చేసి అతి తొందరలో వాటర్ సప్లై చేస్తామని ఏఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, మండల బిజెపి సెక్రటరీలు నల్లగోని రాజ్ కుమార్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు వీరాంజనేయులు, మెహర్ వలి కాలనీ సొసైటీ అధ్యక్షులు రాజేందర్ గౌడ్, బృందావనం కాలనీ నాయకులు జనార్ధన్, కార్తీక్, యశ్వంత్, బిజెపి బూత్ అధ్యక్షులు కుమార్ గౌడ్, రామ్ కిషన్, నాగేంద్ర బాబు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి డివిజన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలను చేయాలి

## ఎమ్మెల్యే కృష్ణా రావు పిలుపు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో బుధవారం ఉదయం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలను చేయాలని ఎమ్మెల్యే కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ బతుకమ్మని ఆదరించి రాష్ట్రంలో పది సంవత్సరాలుగా కొలుచుకుంటున్న తెలంగాణ తల్లిని విగ్రహాన్ని తీసివేసి బతుకమ్మ లేని కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వానికి నిరసనగా, ప్రతి డివిజన్ నాయకులు కార్యకర్తలు, పాల్గొని ప్రతి డివిజన్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు పూలమాలలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు..

# మళ్ళీ కేసీఆర్ రావాలి.. మా బ్రతుకులు మారాలి..

## నిరుపేదలపై పగపట్టిన కాంగ్రెస్ సర్కార్.. చిరు వ్యాపారుల షాపులు తొలగింపు మహిళలఆగ్రహం..

## కనీస సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి





కూకట్ పల్లి కే.పీ.హెచ్.బి. కాలనీలో ఫుట్ పాత్ పై షాపుల ను తొలగించిన జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గోకుల్ ప్లాట్స్ చౌరస్తా నుండి నెక్సస్ మాల్ వరకు, టెంపుల్ బస్ స్టాప్ నుండి బ్రాండ్ ఫ్యాక్టరీ వరకు ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను తొలగించిన జిహెచ్ఎంసి సిబ్బంది. ఇంట్లో ఉండగానే కనీస సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టిన అధికారులు, మళ్ళీ కేసీఆర్ రావాలి అని డిమాండ్ చేస్తున్న మహిళలు, సమాచారం లేకుండా కూల్చివేతలు చేపడుతున్నారని మహిళ ల ఆగ్రహం,సామాన్లు తీసుకునే సమయం ఇవ్వని జిహెచ్ఎంసి అధికారులు, అహంకార ధోరణితోనే అధికారులు మా ఆస్తులను నష్టం చేస్తున్నారు..

# శ్రీ చౌడేశ్వరి మాత నూతన ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు

## చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన యాదవుల కుల దైవం శ్రీ చౌడేశ్వరి మాత ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్పల్లి యాదవ సంఘం ప్రెసిడెంట్ బత్తుల మల్లేష్ యాదవ్, యాదవ సంఘం మాజీ అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్, నాయకులు మహేందర్ యాదవ్, రాజు యాదవ్, నర్సింహా యాదవ్, పాండు యాదవ్, ప్రవీణ్ యాదవ్, దుర్గయ్య యాదవ్, నవీన్ యాదవ్, బాలేష్ యాదవ్ ,శేఖర్ యాదవ్ లు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల కమిషన్ మరింత సమర్థవంతంగా పనిచేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




విద్యా,వైద్య అవకాశాలు అందరికీ సమానంగా లభించకపోవడం సైతం మానవ హక్కుల ఉల్లంఘనే అని, ప్రజల హక్కుల పరిరక్షణకు మానవ హక్కుల కమిషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, మానవ హక్కుల కార్యకర్త, డాక్టర్ రాజలింగు మోతె తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యంత అవసరమని, కానీ భారతదేశంలో శతాబ్దాలుగా కులం ఆధారంగా మనుషులపై వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి జైల్లో కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఇటీవల ఈ విషయాన్ని సుప్రీంకోర్టు తప్పు పెట్టిందని గుర్తు చేశారు. ఖైదీల చేతనే మరుగుదొడ్లు కడిగించడం,ట్యాంకులు శుభ్రం చేయించడం వంటి పనులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. దేశంలో కులం పేరుతో మానవహక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. స్త్రీలు,బాలికలు, వృద్ధులపై హింస పెరుగుతున్నాయని ఆరోపించారు. విద్యా,వైద్య అవకాశాలు అందరికీ సమానంగా లభించక, దేశ సంపద కొందరి చేతుల్లోనే ఉండడం సైతం మానవ హక్కుల ఉల్లంఘనే అని తెలిపారు. ప్రభుత్వాలు అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ప్రజాస్వామిక వాతావరణాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అప్పుడే హక్కులు కాపాడబడి, ప్రజలు ఆత్మగౌరవంతో జీవించగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు అడెపు సురెంధర్, కాగితపు సునీల్,నడిపెల్లి సునీల్ రావు,హనుమండ్ల రమేష్ లు పాల్గొన్నారు.

# మేడ్చల్, శ్రీరంగవరం ఆటో యూనియన్ అధ్యక్షులుగా దాది శంకర్ ముదిరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మేడ్చల్ లో జరిగిన మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం ఆటో యూనియన్ ఎన్నికల్లో శ్రీరంగవరం గ్రామనికి చెందిన దాదీ శంకర్ ముదిరాజ్ ను ఆటో యజమానులు అందరు కలసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఎన్నికల అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ ఆటో యజమానులకు జరుగుతున్న అన్యాయంపై అధికారులతో మాట్లాడి తగు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలియపరిచారు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆటో యజమానులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు... తన మిత్రులైన కొరివి బాల్ రాజ్, జిన్నారం అశోక్, నాగారం కుమార్, పోన్నబో యిన రవి, రాళ్లకత్య వినోద్ తదితరులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది..

# బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుపై హామీని నిలబెట్టుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిసిసి కార్నర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తూ, నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని చెప్పినా, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తైన బీసీ సబ్ ప్లాన్ పై ఎలాంటి కార్యచరణ చేపట్టకపోవడం అంటే ఇది బీసీలను మభ్య పెట్టడమే అవుతుందని ఆరోపించారు. బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరించడం బాధాకరమని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు పై చర్చించి, బీసీ సబ్ ప్లాన్ పై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, బీసీ సీనియర్ నాయకులు శాఖపురి భీమ్సేన్, మాదన బోయిన రాజన్న యాదవ్, గోలివాడ వంశీ, షేక్ సల్మాన్, ఆకుల రాజు లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-12-2024)MAA_times of varha main (13-2).qxd 12/11/2024 6:02 AM Page 7



# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్వాకం

**ఆసుపత్రి నుండి దళితుడిని గెంటేసిన వైద్యుడు**

**వైద్యుని పై చర్యలు తీసుకోవాలి**

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





వైద్యం నిమిత్తం జిల్లా కేంద్రమైన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన దళితున్ని విధులో ఉన్న డ్యూటీ వైద్యుడు దళితులను నిర్లక్ష్యంతో రోగి నుండి వాసన వస్తుందని నిర్లక్ష్యంగా వ్యవ హరించి, బయటికి వెళ్ళగొట్టడం దుర్మార్గమైన చర్య అని కుల వివక్ష పోరాట సమితి(కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని నెన్నెల గ్రామానికి చెందిన లింగంపల్లి చంద్రయ్య కాలుజారి కింద పడిపోవడంతో పక్క టెముకలకు బలమైన గాయం కాగా, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, పరీక్షించిన వైద్యులు ఎక్సరే తీసి, నొప్పి తీవ్రంగా ఉండటంతో జిల్లా కేంద్రమైన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ తీసుకొని రావాలని రిఫర్ చేశారు. జిల్లా ఆసుపత్రికి వచ్చిన చంద్రయ్య నొప్పిని భరిస్తూ, క్యూలో ఉండి మరి డాక్టర్ ను సంప్రదిస్తే, రోగి నుండి వాసన వస్తుందని, వెళ్లిపోండి అని గెంటి వేశారని ఆరోపించారు. తాను నొప్పి భరించలేక ఉన్నానని చెప్పినప్పటికీ అతని బాధను అర్థం చేసుకోలేకుండా ఏమి కాలేదు అంటూ బలవంతంగా గెంటేశారన్నారు. దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, డ్యూటీ డాక్టర్ పై జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి, విచారణ జరిపి, విధుల్లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే సదరు రోగికి మెరుగైన వైద్యం అందించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట జాయింట్ సెక్రటరీగా యాదగిరి

టైమ్స్ఆఫ్ వార్త జనగామ:



తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా జనగామ పట్టణానికి చెందిన ఏనుగుతల యాదగిరిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం 2001 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి పార్టీలో ప్రత్యేక తెలంగాణ కోసం మలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషిస్తూ అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. అలాగే కుమ్మర సామాజిక వర్గం నుండి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో అనేక పోరాటాలు, ఉద్యమాలు, పాదయాత్రలు, ర్యాలీలు, సైకిల్ యాత్రలో ఉద్యమాలు చేస్తూ కులాన్ని చైతన్య పరుస్తూ కుల సంక్షేమం కొరకు తెలంగాణ కుమ్మర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై అనేక పోరాటాలు చేస్తున్న సందర్భంగా యాదగిరిని నియమించడం జరిగిందన్నారు. బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా చేస్తున్న పోరాటాలలో భాగంగా చురుకుగా తమ కుల సంఘంలో, బీసీ కుల సంఘాలలో ఉన్న వారిని కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న ఏనుగుతల యాదగిరి సేవలను గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగుతల యాదగిరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర పదవి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్, తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్య, తెలంగాణ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూతనకంటి ఆనందం, తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి, తెలంగాణ ఆరె కటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంబీకార్ అశోక్, తెలంగాణ మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్, తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాసమళ్ళ బాలకృష్ణ, తెలంగాణ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిపిరిశెట్టి శ్రీనివాస్, తెలంగాణ గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిడ్డి కనకయ్య, తెలంగాణ దొమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరె రాములు, తెలంగాణ పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, దాసరి సంఘం అధ్యక్షులు కాజిపేట వెంకటరామ్ నర్సయ్య, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కేదారి యాదవ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బయ్యస్వామి, లీగల్ అడ్వైజర్ ప్రతాపగిరి బిక్షపతి, గంగపుత్ర సంఘం నాయకులు బర్కం రామ్మోహన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు త్వరితగతిన ప్రారంభించాలి

**కేంద్ర విమానయన శాఖ మంత్రిని కలిసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

టైమ్స్ఆఫ్ వార్త- న్యూ ఢిల్లీ:



మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడును వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిసి వినతిపత్రం అందజేసారు. కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని మంగళవారం న్యూఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్ పోర్ట్ పనుల ప్రారంభం గురించి కేంద్ర మంత్రితో చర్చించారు. వరంగల్ మామునూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. భవిష్యత్ అవసరాల కొరకు రెండేళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా డెవలప్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన 863 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఎయిర్ పోర్టు పునరుద్ధరణ కోసం రూ. 205 కోట్లతో భూసేకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు ఎంపీ కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# పోరాటం ఫలితమే కోనోకార్పస్ చెట్ల తొలగింపు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఎంసిపిఐ(యు)పార్టీ, ఎఐఎఫ్డిఎస్ నిరంతర పోరాటం ఫలితంగానే జిల్లా కేంద్రంలో జిల్లా యంత్రాంగం కోనోకార్పస్ చెట్లను తొలగించిందని ఎంసిపిఐ (యు) పార్టీ జిల్లా కార్యదర్శి,అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్డిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివైడర్ మధ్యలోనివే కాకుండా పాఠశాలలు,పల్లె ప్రకృతి వనలతో పాటు ఇతర ప్రదేశాలల్లోని కోనోకార్పస్ చెట్లను కుక్కటి వేళ్ళతో పెకటించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా కోనోకార్పస్ చెట్లను తొలగించాలని,వీటి వల్ల ప్రజలకు,విద్యార్థులకు ప్రమాదం ఉందని ఎంసిపిఐ(యు) పార్టీ,ఎఐఎఫ్డిఎస్ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ నాయకులు,వృక్ష,జియాలజిస్టు శాస్త్రజ్ఞులతో సహా ఎంతో మంది మేధావులు వాటివల్ల చర్మ,శ్వాస,భూగర్భ జనరుల సమస్యలతో పాటుఇతర మానవాళికి ముప్పు వాటిల్లే వ్యాధులు వస్తాయని పత్రిక,సోషల్ మీడియా ముఖంగా విస్తరిస్తున్న,జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న జిల్లా యంత్రాంగం పట్టించుకోలేదని ఆరోపించారు. జిల్లా యంత్రాంగం గత రెండు రోజులుగా వాటిని తొలగించడం హర్షణీయమని తెలిపారు. వాటిని నామమాత్రంగా కాకుండా కూకటి వేళ్ళతో పెకటించాలని, చెట్లను తొలగించాలని జిల్లా కలెక్టర్ కు,జిల్లా ఫారెస్ట్ కన్జర్వేటర్,మున్సిపల్,ఫారెస్ట్,రెవిన్యూ సంబంధిత అధికారులకు ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయా కార్యాలయల ముందు ధర్నాలు చేసి, వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. అధికారులు ఇప్పటికైనా అర్థం చేసుకొని, పూర్తిగా తొలగించి, ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు.

# రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ దోకా సర్కార్

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

టైమ్స్ఆఫ్ వార్త-పర్వతగిరి:



కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కాదని కాంగ్రెస్ దోకా సర్కార్ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. పర్వతగిరి మండల కేంద్రంలోని ఐఓబీ, పీఎన్ బీ, డీసీసీ బ్యాంక్ లకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెళ్లి ఆయా శాఖల రుణమాఫీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐఓబీ పరిధిలో రైతులు 450 మంది రైతులు పెండింగ్ లో ఉండగా కేవలం 22 మందికి మాత్రమే క్లియరెన్స్ వచ్చిందని బ్యాంకు సిబ్బంది తెలిపారు. పీఎన్ బీ లో 456 మంది రైతులకి 356 మందికే మాఫీ అయ్యాయని బ్యాంక్ అధికారులు తెలిపారు. డీసీసీ బ్యాంకులో 4000 రైతులకు 25 కోట్లు ఋణం ఉండగా కేవలం 14 కోట్లు మాత్రమే మాఫీ అయ్యాయని బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసగించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదని అన్నారు. రైతుబంధుకు రాం..రాం.. చెప్పి రైతు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు విధించి రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రైతన్నలకు సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంటకో మాట, పూటకో మాట, రోజుకో మాట మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో హామీలు ఇచ్చి రైతులను, ప్రజలను, సబ్బండ వర్గాలను మోసగిస్తున్నాడని అన్నారు. కనీసం అవగాహన లేకుండా ముఖ్యమంత్రి, మంత్రులు తలా తోక లేకుండా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సాగునీరు, తాగునీరు లేకుండా తెలంగాణ రాష్ట్రంను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. రుణ మాఫీ కానీ రైతులకు భారత రాష్ట్ర సమితి పక్షాన అండగా నిలబడుతుందని రైతులకు హామీ ఇచ్చారు. మాజీ మంత్రి వెంట ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు తదితరులున్నారు.

# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పే వరకు బీఆర్ఎస్ విశ్రమించదు

**కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పై ఢిల్లీలో ప్రెస్ మీట్**

**పాల్గొన్న ఎంపీ రవిచంద్ర, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్**

టైమ్స్ఆఫ్ వార్త-న్యూ ఢిల్లీ:






తెలంగాణ రాష్ట్రం, ప్రజల ప్రయోజనాలు, న్యాయమైన హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంతో తమ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంగళవారం ఆయన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు తమ పార్టీ మొదటి నుంచి కొట్లాడుతూనే ఉందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రధాని నరేంద్ర మోడీని గతంలో పలుమార్లు కలిసి కోరడం, లేఖలు రాయడం జరిగిందన్నారు. అదేవిధంగా వినోద్ కుమార్, కల్వకుంట్ల కవిత లోకసభ సభ్యులుగా ఉన్నప్పుడు సంబంధిత మంత్రులు, అధికారులను కలిసి డిమాండ్ చేయడం, వినతిపత్రాలు అందజేశారని ఆయన వివరించారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కేసీఆర్ 160ఎకరాల భూమిని కూడా కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు, గతంలో హామీనిచ్చిన మేరకు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా సోమవారం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరామని చెప్పారు. కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పే వరకు బీఆర్ఎస్ విశ్రమించదని, పార్లమెంట్ లోపల, బయట పోరాడుతుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు. వ్యాగన్ రిపేర్ సెంటర్, వచ్చే కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలలో 60శాతం స్థానికులకే ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభలో అడుగుపెట్టకుండా అరెస్టులు చేయడాన్ని ఎంపీ రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. మోడీ, అదానీ ఫోటోలతో ఉన్న టీ షర్ట్ ధరించి రాహుల్ గాంధీ పార్లమెంట్ లో అడుగుపెట్టడాన్ని ఆయన ప్రస్తావిస్తూ, అదే తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అదానీ, రేవంత్ రెడ్డి ఫోటోలున్న టీ షర్ట్స్ వేసుకుని వస్తే గేట్ వద్దనే అడ్డుకుని అరెస్టులు చేయడంలో అర్థమేమిటో ప్రజలు గ్రహించారని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

# ట్రాఫిక్ రూల్స్ ప్రజలకేనా?

- హెల్మెట్ లేకుండా పోలీస్ ద్విచక్ర వాహనం నడిపితే ఫైన్ వేసేదెవరు?
- ద్విచక్ర వాహన చోదుకులకు ట్రాఫిక్ రూల్స్
- మరి పోలీసులకు ట్రాఫిక్ రూల్స్ మినహాయింపా...!




టైమ్స్ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం ( కోటమర్తి నవీన్ కుమార్)




రోడ్ల భద్రత సజావుగా పనిచేయడానికి ట్రాఫిక్ నియమా నిబంధనలు ముఖ్యమైనవని పోలీసులు ప్రజలకు వివరిస్తూ ఉంటారు. నిబంధనలను అతిక్రమిస్తే ఫోటో తీసి ఫైన్ లు వేస్తుంటారు. సాక్షాత్తు ద్విచక్ర వాహన దారులపై పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ కొట్టించుకోవడానికి వెళ్లిన స్థానికులకు ఫైన్ వేసే పోలీసులు.. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి హెల్మెట్ లేకుండా వాహనం నెంబర్ టిఎస్ 03 ఈయు 9878 వాహనాన్ని పోలీస్ కానిస్టేబుల్ హెల్మెట్ లేకుండా రోడ్డుపై దర్జాగా ప్రయాణిస్తుంటే అతనిపై ఫైన్ వేయటానికి ఎవరు ఉపక్ర మించాలని ప్రజల భావి స్తున్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు హెల్మెట్ తప్పక ధరించాలని వివరిస్తూనే కొన్ని సందర్భాలలో ద్విచక్ర వాహన చోదకులకు ఉచిత హెల్మెట్లు కూడా అధికారులు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసిన వారికి ఫైన్ వేసే కానిస్టేబుల్ అతిక్రమించి హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయటం ఎంత వరకు సబబు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కానీ ఉదయం సాయంత్రం వాహ నచోదకులకు ఫైన్ వేసే పోలీసులే హెల్మెంట్, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకుండా తిరగడం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
11-12-2024


# హౌసింగ్ బోర్డ్ డ్రైనేజీ పైప్‌లైన్ అస్తవ్యస్తం

- గృహాలలో చేరుతున్న డ్రైనేజీ మురికినీరు..
- పట్టించుకోని మున్సిపల్.. పంచాయతీరాజ్ శాఖ ఇంజనియర్లు
- రూ.కోటి సిడిఎఫ్ నిధులు డ్రైనేజి పాలు?
- స్పీడ్ వాటర్ డ్రైనేజీ బదులు నాసిరకం మట్టి పైపులతో పైప్ లైన్ ?
- వాటర్ ప్రవాహం లెవలింగ్ వేసి పైపులు వేశారా?
- పైపుల కింద ఇసుక పోశారా 20ఎంఎం కంకరతో బెడ్ వేశారా?
- పైపులు బిగించే కాలర్ రింగ్ సౌలభ్యం కోసం ఎన్ని ఫీట్ల లోతులో సిమెంట్ బెడ్ వేశారు?
- టెండర్, కన్సల్టింగ్ వివరాలు చూపే బోర్డును ఏది?
- పనులపై ఆజమాయిశి మున్సిపల్ అధికారులదా? పంచాయతీరాజ్ శాఖ అధికారులదా?
- పైఫ్ లైన్ కోసం సిమెంట్ రోడ్డు త్రవ్వేసి.. వదిలేసిన కాంట్రాక్టర్?
- మురికినీరు డ్రైనేజ్ లింకులు కల్పక పోవడంతో కాలనీ గృహాలలో ఏరులై పారుతున్న మురికినీరు
- దుర్వాసనను భరించలేక పోతున్న కాలనీవాసులు


18 ఇంచుల పైపులా..6 ఇంచులా పైపులా?


రోడ్లపై పారుతున్న డ్రైనేజీ మురికినీరు


మ్యాన్ హెూల్ లో పైప్ లైన్ దుర్గతి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కర్ణుడి చావుకు లక్ష కారణాలు అన్న చందాన మున్సిపల్ అధికారులు ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు తప్ప భువనగిరి హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధికి నోచుకోవడం లేదు. గత నాలుగున్నర దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం నిర్మించిన ఎంఐజి, ఎల్ఐజీ1,ఎల్ఐజి 2 గృహాలు దినదినాభివృద్ధి చెంది అపార్ట్మెంట్లుగా రూపుదిద్దుకున్నాయి. ప్రతి ఇల్లు మూడేసి అపార్ట్మెంట్లుగా మారడంతో సుమారు 6000 జనాభా కలిగి ఉంది. భువనగిరి మున్సిపాలిటీ 10 వార్డ్ తో పాటు 26 వార్డు పరిధిలో గతంలో డ్రైనేజ్ ఆధునిక రించేందుకు సిడిఎఫ్ నిధులతో గత సంవత్సరం క్రితం పలుకు చేపట్టారు. 1965 మాస్టర్ ప్లాన్ ప్రకారం హైదరాబాద్ హనుమకొండ రహదారి 100 ఫీట్ల వెడల్పుగా, వినాయక చౌరస్తా నుండి నల్గొండకు పోయే రోడ్డు 80 ఫీట్ల వెడల్పులో ఉండాల్సింది. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హయంలో 25 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరు జయించి హైదరాబాద్ హనుమకొండ ప్రధాన రహదారి 100 ఫీట్ల రోడ్డు గా మార్చారు. అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రంలో హౌసింగ్ బోర్డ్ మహబూబ్ నగర్ అధికారులు భువనగిరిలో పట్టా భూములు సేకరించి ఎంఐజి, ఎల్ఐజి1, ఎల్ఐజి II, గృహ వాసాలను నిర్మించి మంత్లీ వాయిదాల ప్రాతిపదికన డిపాజిట్ తీసుకొని అలాట్ మెంట్ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పట్లోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే డిటిసిపి అనుమతి పొందిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కలిగిన ఏకైక కాలనీగా గుర్తింపు పొందింది. 60ఫీట్ల వెడల్పులో ప్రధాన రహదారులు, 33 ఫీట్ల వెడల్పులో ఇంటర్నల్ రోడ్ల తో కాలనీ ఏర్పాటు చేయడం జరిగింది. పాత ఇల్లును కూల్చి కొత్త ఇండ్లను నిర్మించుకునే యజమానులు హౌసింగ్ బోర్డ్ రోడ్లను ఆక్రమించుకొని మెట్లు వేస్తున్న పట్టించుకునే మున్సిపల్ అధికారులు కరువై పోవడంతో రోడ్లన్నీ 15 ఫీట్ల రాడ్స్ గా మారి పోతున్నాయి. రోడ్లపైనే వాహనాలు ఉండిపోవడంతో ప్రమాదాలకు నిలువుగా మారుతున్నాయి. మున్సిపల్ అధికారులు ప్రతి ఇంటి ముందర మెట్ల పేరుతో ఆక్రమణలకు గురవుతున్న పట్టించుకునే నాధుడు. మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా పాత భవనాలను గూర్చి సేట్ బ్యాంక్ లేకుండా. సంప్ నిర్మాణాలు చేపట్టకుండ,పార్కింగ్ స్థలాలు లేకుండా బహుళ అంతస్తులు భవనాలు నిర్మించబడుతున్న పట్టించుకునే మున్సిపల్, ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్ అధికారులు కరువయ్యారని ప్రజల ఆరోపిస్తున్నారు. నాలుగు దశాబ్దాల అనంతరం మురికి నీరు ప్రవహించే డ్రైనేజీ నిర్మించేందుకు కోటి రూపాయల సిడిఎఫ్ నిధులతో పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణలో మరుగునీటి డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టింది. సిడిఎఫ్ నిధుల టెండర్ కాస్ట్, లేక ఎక్సెస్, పనులు చేపట్టే కాంట్రాక్టర్ పేరు, డ్రైనేజ్ నిర్మాణ పనుల కన్సల్టింగ్ శాఖ, ఎన్ని మీటర్ల మేర డ్రైనేజ్ పైపులు మట్టి పైపులా? సిమెంట్ పైపుల, స్పీడ్ వాటర్ డ్రైనేజ్ పనులా, లేక లెవలింగ్ లేకుండా మట్టి పైపులు వేసి పైపుల కనెక్షన్ ఇవ్వకుండా వదిలేసి వెళ్లే పనులా? ఈ డైనేజి నిర్మాణ పనుల పై మున్సిపల్ ఇంజనీర్ల ఆజ్మాఇషి ఉండదా, కేవలం చుట్టపు చూపుగా వచ్చి పోయే పంచాయతీరాజ్ ఇంజనీర్ల బాధ్యత నా అన్న విషయంపై స్పష్టత రాకపోవడంతో సంవత్సరం గడిచిన అటు మున్సిపల్ కమిషనర్‌కు చెప్పుకోవాలా! లేక మున్సిపాలిటీతో సంబంధం లేని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ లకు చెప్పుకోవాలా అన్న విషయం తెలియక కాలనీ వాసు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక కాలనీ ప్రజలకు తెలియకుండా కాంట్రాక్టర్ ఉన్న సిమెంట్ రోడ్లను పగలగొట్టి మట్టి డ్రైనేజీ పైపులను వేసి కొన్ని నెలలపాటు వదిలేసి పోవడంతో ఆ రోడ్లపై నడిచే కాలనీ బస్సులో అనేక ఇబ్బందులకు గురయ్యారు. సదరు కాంట్రాక్టర్ డ్రైనేజ్ లైన్లను ఆధునికరించే బదులు, బహుళ అంతస్తులలో నివసించేవారెందరు, ప్రతిరోజు ప్రతి కుటుంబం ఎన్ని లీటర్ల మేర నీళ్లను వారు వాడుతుంఎన్నారు. ఎన్ని బహుళ అంతస్తుల గృహాల నుండి ఎన్ని గ్యాలన్ల మీరు డ్రైనేజీ పైపు ద్వారా ప్రవహించే ఆకాశముంది, ఈ విషయాలపై సదర్ ఇంజనీర్లు సర్వే చేసి భవిష్యత్తులో ఈ డ్రైనేజీ పైపుల ద్వారా ఏమేర నీరు ప్రవహించే ఆస్కారం ఉందన్న సాంకేతిక పరంగా అవగాహన లేకుండా పనులు చేపట్టడంతో కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు మట్టిపాలయ్యే అవకాశం ఉందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అయితే ప్రస్తుతం నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ 18 ఇంచుల పైపుల లేక 6ఇంచుల పైపుల అన్న స్పష్టత లేకుండా, సదరు కాంట్రాక్టర్ తోబాటు మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా మురికి నీరంతా తిరుగు ప్రయాణంలో కాలనీ గృహాలలో చేరిపోతున్నదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇంతకీ కాంట్రాక్టర్ నిబంధనకు విరుద్ధంగా అస్తవ్యస్తంగా వేసిన పైప్ లైన్ ద్వారా ప్రవహించే డ్రైనేజీనీరు ఎటు ప్రవహిస్తుదన్న మిలియన్ డాలర్ల ప్రశ్నకు మున్సిపల్ కమిషనర్ లేక పంచాయతీరాజ్ అధికారులు జవాబు ఇవ్వాల్సిందేనని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా నిబంధనలను ఉల్లంఘించి ఉల్టా పల్టా పనులు చేసిన ట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో ఉంచి సత్వరమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసే విధంగా మున్సిపల్ కమిషనర్‌తో పాటు పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని లేకపోతే ఇరువురి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. అంతేగాక 10వ కౌన్సిలర్, 26వ వార్డు కౌన్సిలర్లు వారి పదవీకాలం ముగియక ముందే అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజ్ పనులను సదరు కాంట్రాక్టర్ చేపట్టే విధంగా చర్ల చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలలో పరకాలను అగ్ర స్థానంలో నిలపాలి**

**క్రీడలు ప్రారంభించిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనితా రామకృష్ణ**

**కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచిన అలరించిన చైర్ పర్సన్**

టైమ్స్ఆఫ్ వార్త-పరకాల:



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనితా రామకృష్ణ సూచించారు. మంగళవారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనితా రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను చైర్ పర్సన్ పరిచయం చేసుకొని అనంతరం కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ క్రీడలు నిర్వహణకు ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడలలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచాలని పిలుపునిచ్చారు. క్రీడలలో రాణించి పేరు ప్రఖ్యాతలు ఎన్నో సంపాదించుకోవాలని అన్నారు. అదేవిదంగా సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పరకాల ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రతి క్రీడాకారుడు అత్యుత్తమ ప్రతిభను చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే.సుష్మ, పరకాల సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ శివకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, ఎంఈఓ రమాదేవి, ఏడిఎంసి మెప్మా సతీష్, హనుమకొండ డిఎస్ఏ దేవిక, బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌస్, ఎస్ జిఎఫ్ ఐ సెక్రటరీ కవిత, మున్సిపల్ వార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామెల్**



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతన పూర్తి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.మంగళవారం ఆయన తిమ్మాపురం నుండి సంగెం వరకు నూతనంగా నిర్మాణం జరుగుతున్న బిటి రోడ్డు బ్రిడ్జ్ పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్‌నాయకులు సామ అభిషేక్ రెడ్డి,ఇందుర్తి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొరపిడత అవిలయ్య,బైరబోయిన మహారాజు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



మండల పరిధిలోని కొమ్మాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను వారి యొక్క విద్యాభ్యాసంను పరిశీలించారు.అదే విధంగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనము సక్రమంగా అందించాలన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## విదేశాలలో పని చేయుటకు అవకాశం

**జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ రవికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టిఓఎంసిఓఎం), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ-తెలంగాణ నుండి అర్హత, నైపుణ్యం కలిగిన, సెమీస్కిల్డ్ కార్మికులకు విదేశాలలో పని చేయుటకు అర్హత కలిగిన వారికి డిసెంబర్ 12న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ రవికృష్ణ మంగళవారం ప్రకటనలో తెలిపారు. దుబాయ్ (యుఏఈ)లో బైకెడర్స్ (డెలివరీ బాయ్స్), సెక్యూరిటీ గార్డ్స్ కు అధిక డిమాండ్ ఉందని, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ చేయడం జరుగుతుందని తెలిపారు. బైక్ రైడర్ అభ్యర్థులు 21-40 సం. వయస్సు కలిగి ఉండాలని, కనీసం ఎస్ఎస్సి ఉత్తీర్ణులై కనీసం 2 సంవత్సరాల పూర్తి అయిన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. సెక్యూరిటీ గార్డ్ అభ్యర్థులు కనీసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండి, కనిష్ట ఎత్తు 5 అడుగుల 8 అంగుళాలతో ఫ్లాట్ పొట్ట కలిగి 21-32 సం. మధ్య వయస్సు ఉండాలని, అభ్యర్థులు పాస్పోర్ట్ కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మెయిల్‌కు పంపించాలని, వివరాలకు వెబ్‌సైట్‌లో, 9440051452, 9440049861 లను సంప్రదించాలని సూచించారు.

## అట్టర్ ఫ్లాప్ సీఎం రేవంత్ రెడ్డి..

**బారాస నేత మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

దేశంలో అట్టర్ ఫ్లాప్ సీఎం రేవంత్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మర్శించారు. బాన్సువాడ పట్టణంలో మంగళవారం తెలంగాణ తల్లి చిత్రపటానికి టిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రజలు సీఎంను అసహ్యించుకుంటున్నారన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేని గెలిపించుకుంటే పార్టీకి అండగా ఉండాల్సిన సమయంలో పోచారం కాంగ్రెస్లో చేరి ద్రోహం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, నాయకులు మోచి గణేష్, సాయిబాబా, రమేష్ యాదవ్, బురిగారి మహేష్, శివ సూరి, సద్దాం, ఆటో మౌలా, తదితరులు, పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారులకు ఇంటి స్థలం, నిర్మాణానికి ఆర్థిక సాయం ప్రభుత్వం అందించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మాలి దశ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో బాన్సువాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో ఆరవ గ్యారంటీ లో భాగంగా మలి దశ ఉద్యమ కారులకు 250 గజాల స్థలం మరియు నిర్మాణానికి ఆర్థిక సహాయం ప్రకటించడం జరిగింది. అందుకని మలి దశ ఉద్యమ కారుల ఆశయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి ఉద్యమ కారులకు ఇచ్చిన హామీని తొందరోలోనే నెరవేర్చగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఉడుత గంగాధర్. ఎర్రవట్టి సాయిబాబా .గంజివార్ చందు .దండు విజయ్.భీమా నాయక్ .కృష్ణ. భాస్కర్ గౌడ్. సాయికుమార్.బురిగారి మహేష్. మారుతి .సురేష్. తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
11-12-2024



## సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు.



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ పట్టణంలోని మినీ స్టేడియంలో సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి జాతీయ, అంతర్జాతీయ, స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలేక్, తాసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో, ఎంపీవో, క్రీడాకారులు, తదితరులు, పాల్గొన్నారు.

## కోళ్ల ఫారం పై సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు

### విద్యార్థులను రోగాల బారినుండి కాపాడండి మహా ప్రభో.. ఏఐపిఎస్‌యు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ పట్టణంలోని ఎస్ఆర్ఎన్కె డిగ్రీ కాలేజ్ , నర్సింగ్ కాలేజ్ ఎదురుగా ఉన్నటువంటి కోళ్ల ఫారం పై ఏఐపిఎస్‌యు విద్యార్థి సంఘ నాయకులు బాన్సువాడ సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐపీఎస్యు నాయకులు మాట్లాడుతూ సాయికుమార్... రహదారి పక్కనే ఉన్నటువంటి కోళ్ల ఫారం నుండి దుర్వాసన రావడంతో స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులకు, ప్రజానీకానికి, వాహనదారులకు ఆ దుర్వాసన వల్ల రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, అట్టి కోళ్ల ఫారం నుండి వెలువడే దుర్వాసన వాళ్ల అనారోగ్యాల పాలు అవుతున్న ప్రజల ప్రాణాలను కాపాడాలని, అలాగే కోళ్ల ఫారం నిర్వాకుడిపై తగు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, వినోద్ పాల్గొన్నారు.

## 6 గ్యారెంటీలు 66 అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం

### రైతు పండుగలు రైతులే చేసుకోవాలి.. రాజకీయ పార్టీలు కాదు..

కాంగ్రెస్ యాడాది పాలన 6 గ్యారెంటీలు 66 అబద్ధాలతో రాష్ట్రంలో పరిపాలిస్తుందని బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. సోమవారం బిజెపి బైక్ ర్యాలీనీ సాయి బాబా ఆలయం నుండి బస్టాండ్ కూడలి వరకు నిర్వహించి, అనంతరం కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు, డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారెంటీలని ప్రజలకు ఆశ చూపి 66 అబద్ధాలతో రాష్ట్ర పరిపాలన నెట్టుకొస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలకే పరిమితమైందని వాటిని అమలు చేయడం లేదని ఎద్దేవ చేశారు. ప్రతి పథకాన్ని వాయిదా వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను వాడుకుంటుందని గుర్తు చేశారు.

# మోహన్‌బాబు ఇంటి వద్ద హైడ్రామా

(మొదటి పేజీ తరువాయి)..

డోర్లు తీయాలంటూ మనోజ్ గట్టిగా అరిచారు. అయినా ఎవరూ స్పందించలేదు. తన కూతురు ఇంట్లో ఉందని, తీసుకెళ్తానంటూ అరిచా తీయకపోవడంతో తన బౌన్సర్లతో కలిసి గేట్లను తోసుకుని లోపలికి వెళ్లిపోయారు. ఆయన వెంటనే మీడియా కూడా లోపలికి దూసుకెళ్లడంతో ప్రయివేటు బౌన్సర్లు మనోజ్‌ను, మీడియాను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అయితే, మనోజ్ వాళ్లను నెట్టేస్తూ ముందుకు సాగాడు. ఒకానొక సమయంలో ఒక బౌన్సర్ గొంతు పట్టుకున్నట్టు తెలిసింది. ఇంతలో మోహన్‌బాబు ఇంట్లో నుంచి బయటకు వస్తూ మనోజ్‌ను చూసి ఆగ్రహంతో ఊగిపోయారు. అతనిపై చేయి చేసుకుంటూ.. మీడియాను దూషిస్తూ చంపేస్తానంటూ తుపాకీ సైతం తీసినట్టు సమాచారం. మనోజ్ షర్ట్ చినిగింది. అలాగే మీడియా ముందు తిరుగుతూ కనిపించాడు. మోహన్‌బాబు ముందుకు వస్తుండగా ఒక మీడియా ప్రతినిధి ప్రశ్నించేందుకు ప్రయత్నించగా అతని చేతిలో ఉన్న టీవీ లోగో లాగి దాడి చేశారు. అంతకు ముందు అక్కడున్న బౌన్సలర్లు మీడియా ప్రతినిధులను బయటకు నెట్టేయడంతో పలువురికి గాయలయ్యాయి. పోలీసుల ఎదుటే మోహన్‌బాబు మీడియాపై దాడి చేయడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ క్రమంలో మోహన్‌బాబు, మనోజ్ వద్ద ఉన్న లైసెన్స్‌డ్ తుపాకులను వెనక్కి తీసుకోవడానికి పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో భారీ ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి భారీ ఏర్పాటు చేశారు.

### గుండెల మీద తన్నావు.. : మోహన్‌బాబు

జల్‌పల్లిలోని మోహన్‌బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత పరిస్థితుల అనంతరం మోహన్‌బాబు ఒక ఆడియోను విడుదల చేశారు. అందులో ఆయన మాట్లాడుతూ.. "మనోజ్ నిన్ను అల్లారు ముద్దుగా పెంచాను. చదువు కోసం చాలా ఖర్చు పెట్టాను.



భార్య మాటలు విని నా గుండెలపై తన్నావు. తాగుడుకు అలవాటు పడి చెడు మార్గంలో వెళ్తున్నావు. కొన్ని కారణాల వల్ల ఇద్దరం ఘర్షణ పడ్డాం. ప్రతి ఇంట్లో గొడవలు ఉంటాయి. మనోజ్ నన్ను కొట్టలేదు. నా బిడ్డ నన్ను తాకలేదు. మేమిద్దరం ఘర్షణ పడ్డాం. మనోజ్ నా ఇంట్లోకి అక్రమంగా చొరబడ్డావు. ఇంట్లో అందరినీ ఎందుకు కొడుతున్నావు? బతుకుదెరువు కోసం వచ్చిన పనివాళ్లను కొట్టడం మహాపాపం. నీ దాడిలో కొందరికి గాయాలయ్యాయి. అయినా కాపాడాను. విద్యాసంస్థల్లో ప్రతిదీ లీగల్‌గా ఉంది. తప్పులు ఎక్కడా జరుగలేదు. అన్నతోపాటు వినరుని కొట్టడానికి వచ్చావు. నీ అన్నను చంపుతానని అన్నావు. మీడియాలో ఏదేదో రాస్తున్నారు.. దీని వల్ల నేను, మీ అమ్మ ఎంతో కుమిలిపోతున్నాం. జరిగిన సంఘటనతో మీ అమ్మ ఆస్పత్రిలో చేరింది. నా ఇంట్లోకి అడుగు పెట్టడానికి నీకు అధికారం లేదు. ఇది నా కష్టార్జితంతో కట్టుకున్న ఇల్లు. రోడ్డుకెక్కి నా పరువు తీశావు. ఆస్తులు ముగ్గురికి సమానంగా రాయాలా? వద్దా? అనేది నా ఇష్టం. పిల్లలకు ఇస్తానా? దానధర్మాలు చేస్తానా? అనేది నా ఇష్టం. మా నాన్న నాకు ఆస్తులు ఇవ్వలేదు. నేనే సంపాదించుకున్న. నాకు రక్షణ కావాలని పోలీసులను కోరాను. నీ కూతురిని వచ్చి తీసుకెళ్లు. నా దగ్గర వదిలిపెట్టినా ఇబ్బంది లేదు. పోలీసుల సమక్షంలోనే నీ బిడ్డను నీకు అప్పగిస్తా" అని మోహన్‌బాబు మనోజ్‌కు పంపిన వాయిస్ మెసేజ్ వైరల్ అవుతోంది.

## ఆ పోలీసులను డిస్మిస్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)..



ఎందుకు చలించలేదు?' అని ప్రశ్నించారు. పోలీసుల దమనకాండకు వీడియో, ఫొటో ఆధారాలు ఉన్నాయని, ఇక్కడి మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్.. అవసరమైతే జాతీయ కమీషన్ల వద్దకు వెళ్తామని చెప్పారు. అసెంబ్లీ ప్రారంభమయ్యే 16లోపు సీఎం స్పందించాలని, లేకుంటే అసెంబ్లీలో కూడా వదిలిపెట్టబోమన్నారు. రహీంబీని పరామర్శించడానికి కేటీఆర్‌తో పాటు ఆశా వర్కర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, మరికొందరు ఆస్పత్రిలోకి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అనుమతించలేదు. దీంతో ఆశా వర్కర్లు బైఠాయించి నిరసన తెలిపారు. కాగా, బీఆర్ఎస్ నేతలు వస్తుండడంతో పోలీసులు ఆస్పత్రి వద్ద భారీగా మోహరించారు. కొందరినే ఆస్పత్రిలోకి అనుమతించగా మిగతా వాళ్లు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

## రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి)..



పూర్తి మెజారిటీ ఉందని.. ఈ తీర్మానాన్ని తిరస్కరించడం ఖాయమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు వ్యాఖ్యానించారు. 'రాజ్యసభ చైర్మన్ మనకు మార్గదర్శి. సభ సజావుగా నడిచేందుకు ఆయన చెప్పేది అందరూ వినాలి. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎల్లప్పుడూ చైర్మన్‌ను అవమానిస్తుంటాయి' అని ధ్వజమెత్తారు. విపక్షాలకు రాజ్యాంగ నియమాలు తెలియవని.. ఉపరాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టరాదని బీజేపీ ఎంపీ దినేశ్ శర్మ అన్నారు. 67(బీ) అధికరణ ప్రకారం అభిశంసన తీర్మానం మాత్రమే ప్రవేశపెట్టాలని చెప్పారు. ధన్‌ఖడ్‌పై ఒత్తిడి తేవడానికి విపక్షం ప్రయత్నిస్తోందన్నారు. టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ మాట్లాడుతూ.. ఈ తీర్మానం ఆమోదానికి తగిన సంఖ్యాబలం తమకు లేదని.. కానీ ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం పోరాడేందుకు బలమైన సందేశంగా పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏ వ్యక్తిపైనా తమకు ఎలాంటి వ్యతిరేకతా లేదన్నారు.

### అదానీ-మోదీ సంచులతో నిరసన

కాంగ్రెస్, ఇతర ఇండియా కూటమి ఎంపీలు మంగళవారం పార్లమెంటు ప్రాంగణంలో వినూత్నంగా నల్ల జోలెలు ధరించి నిరసనకు దిగారు. ఆ సంచులకు ఓవైపు అదానీ, మోదీ చిత్రాలు.. ఇంకోవైపు 'అదానీ–మోదీ భాయ్ భాయ్' అన్న నినాదం ముద్రించారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ వాద్రా సహా కాంగ్రెస్, డీఎంకే, జేఎంఎం, వామపక్ష ఎంపీలు మకరద్వారం మెట్ల ముందు నిరసన చేపట్టారు. అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతకుముందు రాహుల్ కాంగ్రెస్ ఎంపీలతో పార్లమెంటు ప్రాంగణంలో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై పార్టీ అనుసరిస్తున్న వైఖరిపై సమీక్షించారు. పార్లమెంటు సమావేశాలు మొదలైనప్పటి నుంచి సభల లోపలే గాక వెలుపల కూడా ఇండియా కూటమి నిరసనలు చేపడుతున్న సంగతి తెలిసిందే.

# పోడు సాగుకు సోలార్ పవర్

(మొదటి పేజీ తరువాయి)..

మహాత్మా జ్యోతిభా ఫూలే భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొని ప్రజావాణి కార్యక్రమ లబ్దిదారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ప్రజల అవసరాలు తీర్చడం కోసం పని చేస్తున్నదని ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును కంప్యూటరైజ్ చేసి సంబంధిత అధికారులకు ఆ దరఖాస్తులను పంపించి, ఆ సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారి తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు చెప్పే విధంగా నిరంతరాయంగా పర్యవేక్షణ చేయడంవల్ల దరఖాస్తుదారులు సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారని వివరించారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని వ్యవస్థలు ప్రజల కోసమే పని చేస్తూ ప్రజాస్వామ్యానికి పునాదులు వేస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో నిజమైన ప్రజాస్వామ్యాన్ని అందించాలనే రాహుల్ గాంధీ ఆలోచన విధానానికి అనుగుణంగా, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రియాంబుల్స్, చట్టాలను తూచా తప్పకుండా ప్రజలకు అందించాల్సిన బాధ్యతతో ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నదన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ వారి అవసరాలు తీర్చడం కోసం తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చకపోగా 70 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శించారు. భావ స్వేచ్ఛ, ప్రగతిశీల ఆలోచనలకు స్థానం లేకుండా గుప్పిట్లో బంధించి పాలన అందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిగా తుంగలో తొక్కడమే కాకుండా పోడు రైతుల సమస్యలను గత బిఆర్ఎస్ పాలకులు పట్టించుకోలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే తప్ప మన ఆశలు ఆకాంక్షలు నెరవేరవని భావించి అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఒక వైపు భారీ బహిరంగ సభలు నిర్వహించగా, సిఎల్పీ నాయకుడిగా నేను ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసి ప్రజల వద్దకు



వెళ్లామన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని మన సమస్యలు పరిష్కరించుకుందామని ప్రజలకు చెప్పడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని దీవించి అధికారాన్ని కట్టబెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంత్య క్రియలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ మాజీ సర్పంచ్ దివంగత కొర్ల సంగా రెడ్డి కూతురు కంచర్ల లక్ష్మి, మనుమడు కంచర్ల అక్షయ్ రెడ్డి ల అంత్యక్రియల్లో మంగళవారం పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ,మాజీ నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి ఈనెల 8న బిక్నూర్ జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో బాన్సువాడ మాజీ సర్పంచ్ దివంగత కొర్ల సంగారెడ్డి కూతురు కంచర్ల లక్ష్మి, మనవడు కంచర్ల అక్షయ్‌రెడ్డి మరణించారు. బాన్సువాడలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని పార్థివదేహాలకి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారంతో ఉన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066